# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 31 డిసెంబర్ 2023 | 16 పేజీలు




## ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది

15లో...




## షెడ్యూల్ ప్రకటనతో పరీక్షలపై దృష్టి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఈసారి వార్షిక పరీక్షలు ముందుగానే జరుగుతాయని ఊహించనట్లుగానే ప్రభుత్వం ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఎంసెట్‌ను ఏప్రిల్, మే మాసంలో నిర్వహించాలని, పార్లమెంట్ ఎన్నికలు కూడా సమీపిస్తున్న నేపథ్యంలో ముందస్తుగానే పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం మొగ్గు చూపింది. ఈ మేరకు ఇంటర్మీడియెట్ పరీక్షల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. 2023 - 24 విద్యా సంవత్సరంలో జూన్ 1న వేసవి సెలవుల అనంతరం కళాశాలలు పునఃప్రారంభమయ్యాయి. నాటి నుండి ఒకవైపు అడ్మిషన్లతో పాటు మరో వైపు తరగతులను యుద్ధప్రాతిపదికపై నిర్వహించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలాఖరు నాటికి సిలబస్‌ను పూర్తి చేయడం సర్వసాధారణం. ఆ తరువాత రివిజన్‌పై దృష్టిసారిస్తారు.

- ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదల
- ఫిబ్రవరి 1 నుండి ప్రాక్టికల్స్, 28 నుండి థియరీ పరీక్షలు
- సిలబస్ పూర్తితో రివిజన్ చేస్తున్న అధ్యాపకులు
- త్వరలో ప్రకటించనున్న టెన్త్ పరీక్షల షెడ్యూల్

2 లో..



## నిర్ధిష్ట నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో సిఎంఆర్ రైస్ డెలివరీ చేయాలి



2లో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నిర్ధిష్ట నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో సిఎంఆర్ రైస్ డెలివరీ జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో కస్టం మిల్లింగ్ రైస్ వానా కాలం యాసంగిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## ప్రజాపాలన దరఖాస్తుల నమోదులో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2 లో..

**కరీంనగర్, ప్రభాతవార్త:** ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల నమోదు సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని రాంనగర్ 37వ డివిజన్‌లో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమము జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు.



## రాజీ మార్గమే రాజమార్గం




**పెద్దపల్లి జిల్లా బ్యూరో/ పెద్దపల్లి, ప్రభాతవార్త:** రాజీ మార్గమే రాజా మార్గమని జిల్లా జడ్జి హేమంత్ కుమార్ అన్నారు.

- లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం
- జిల్లా జడ్జి హేమంత్ కుమార్

2 లో..

# ప్రజాపాలన దరఖాస్తుల నమోదులో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి





మొదటి పేజీ తురువాయి..

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన అభయహస్తం 6 గ్యారంటీ కార్యక్రమం ద్వారా దరఖాస్తులను సమర్పించడానికి వచ్చే ప్రజలకు దరఖాస్తు నమోదులో అవగాహన కల్పించడంతో పాటు సహకారాన్ని అందించాలని సూచించారు. కేంద్రాల వద్ద వృద్ధులు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని, శామియానాలు, కుర్చీలు ఇతర మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు. కేంద్రాలకు వచ్చి సమర్పించే ప్రతి దరఖాస్తును తీసుకోవాలని, దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని ఆమె పేర్కొన్నారు. కేంద్రానికి వచ్చిన మహిళలతో దరఖాస్తుల పంపిణీ, నమోదు, వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి, కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

మొదటి పేజీ తురువాయి..

జిల్లా జడ్జి హేమంత్ కుమార్, సీనియర్ సివిల్ జడ్జి అర్జున్ శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక రంగంపల్లి కోర్టు ఆవరణలో మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ హేమంత్ కుమార్, సీనియర్ సివిల్ జడ్జి అర్జున్ మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన నేరాలకు కోర్టుల చుట్టూ తిరిగి వ్యయ ప్రయాసాలకు గురికాకుండా రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని, కేసులలో ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపటం నేరమని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని, అలా చేసిన, ఓపెన్ డ్రింక్ చేసిన వారికి జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో




పలు క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలు, భార్య భర్తల వివాదాల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం దొరుకుతుందని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్, పలువురు న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాల్గొన్నారు.

# షెడ్యూల్ ప్రకటనతో పరీక్షలపై దృష్టి

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే జూనియర్ కళాశాలల్లో రివిజన్ కొనసాగుతుంది. ప్రభుత్వ కళాశాలల్లో ,, ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కూడా నిర్వహిస్తున్నారు. ఎంసెట్ కోచింగ్ కూడా ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు వార్షిక పరీక్షల షెడ్యూల్ ప్రకటించడంతో విద్యార్థులు ఇకపై పరీక్షలపై దృష్టిసారించారు. ఫిబ్రవరి 1 నుండే ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 15 వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రాక్టికల్స్ జరగనున్నాయి. ఈసారి రెండవ శనివారం, ఆదివారం కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈసారి ఇంగ్లీష్ సబ్జెక్టుకు కూడా ప్రాక్టికల్స్ జరగనున్నాయి. ఇంటర్ బోర్డు చరిత్రలో ఇంగ్లీష్ సబ్జెక్టుకు ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించడం ఇదే ప్రథమం. ఇప్పటికే కళాశాలల్లో విద్యార్థులను ప్రాక్టికల్ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. కేవలం ఒక నెల రోజుల వ్యవధి మాత్రమే ఉండడంతో ప్రయోగశాలల్లో ఆయా సబ్జెక్టులకు సంబంధించి ప్రయోగాలను చేపిస్తూ విద్యార్థులను ప్రాక్టికల్ పరీక్షలకు సిద్ధం చేసే పనిలో ఉపాధ్యాయులు ఉన్నారు. రసాయనిక, భౌతిక, వృక్ష, జంతు శాస్త్రాలకు సంబంధించి రికార్డులను కూడా రాయిస్తున్నారు. ప్రాక్టికల్స్ అయిపోగానే ఫిబ్రవరి 28 నుండి థియరీ పరీక్షలు మొదలు కానున్నాయి. మార్చి 19న థియరీ పరీక్షలు ముగుస్తాయని ఇంటర్ బోర్డు అధికారులు ప్రకటించిన షెడ్యూల్‌లో పేర్కొన్నారు. ఒక రోజు ప్రథమ సంవత్సరం, మరుసటి రోజు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించేలా షెడ్యూల్‌ను విడుదల చేశారు. అదే విధంగా ఎథిక్స్, హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్షలను కూడా నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 17న ఎథిక్స్, హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్షను, 19న ఎన్విరాన్‌మెంట్ పరీక్షను నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. దీంతో విద్యార్థులను ఎథిక్స్, హ్యూమన్ వ్యాల్యూస్, ఎన్విరాన్‌మెంట్ పరీక్షలకు ఉపాధ్యాయులు విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. జనవరిలో వారం రోజుల పాటు సంక్రాంతి సెలవులు ఉంటాయి. ఆదివారాలు, గణతంత్ర దినోత్సవం తదితర సెలవులను మినహాయిస్తే కేవలం 15 ను ండి 20 రోజులు మాత్రమే ప్రాక్టికల్ పరీక్షలకు సమయం ఉంటుంది. దీంతో లెక్చరర్లు, విద్యార్థులను పరీక్షలకు మానసికంగా సిద్ధం చేస్తున్నారు. సమయం తక్కువగా ఉండడంతో పరీక్షల్లో విద్యార్థులు నష్టపోకుండా ఉ ండేందుకు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా ఇంటర్ పరీక్షల తేదీలు ప్రకటించడంతో ఎంసెట్ నిర్వహణపై అధికారులు దృష్టిసారించారు. ప్రతి సంవత్సరం ఎంసెట్ పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్, జెఇఇ మెయిన్స్ తేదీల ప్రకారం నిర్ణయిస్తారు. ఇంటర్ వార్షిక పరీక్షలు మార్చి 19తో ముగియనుండడంతో జెఇఇ పరీక్షలు ఏప్రిల్‌లో నిర్వహించి మేలో ఎంసెట్ నిర్వహించేందుకు ఉన్నత విద్యా మండలి అధికారులు చర్యలు చేపట్టారు. రెండు, మూడు రోజుల్లో ఎంసెట్‌పై స్పష్టత వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించడంతో సరైన సమయంలో ఎంసెట్ నిర్వహించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. కాగా టెన్త్ పరీక్షలను కూడా ఇంటర్ పరీక్షలు అవగానే నిర్వహించేలా విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణపై అధికారులు కూడా సమీక్ష చేస్తున్నారు. ఎక్కువ శాతం ఇంటర్ పరీక్షలు పూర్తి కాగానే టెన్త్ పరీక్షలు నిర్వహిస్తే బాగుంటుందని అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. టెన్త్ ఎన్ని సబ్జెక్టులు నిర్వహించాలి అనే అంశంపై అధికారులు చర్చిస్తున్నట్లు తెలుస్తుంది. రెండు, మూడు రోజుల్లో పదవ తరగతి పరీక్షల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

# ఎస్సీబాలుర వసతి గృహ ప్రహరీ గోడ ధ్వంసం చేసిన దుండగులు

**నెక్కొండ, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

నెక్కొండ మండలంలోని ఎస్సీ బాలుర వసతి గృహ ప్రహరిని ధ్వంసం చేసి, స్థల ఆక్రమణకు పాల్పడుతున్న దుండగులను వెంటనే గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని నెకొనంకడ దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక వసతి గృహం పూర్తి శిథిలావస్థకు చేరి, విద్యార్థులకు ఉపయోగకరంగా లేకపోవడంతో గత కొన్నేళ్ల క్రితం మూతపడింది. ఇదే అదునుగా భావించిన చల్లా గోదాం నిర్వాహకులు వసతి గృహ ప్రహరిని ధ్వంసం చేసి, ప్రభుత్వ వసతి గృహ స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నిస్తూ సుమారు 6గజాల వెడల్పుతో స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నిస్తూ సుమారు ఆరు గజాల వెడల్పుతో స్థలాన్ని ఆక్రమించినందున అట్టి బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు ఆస్తులు ధ్వంసం, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు యత్నించిన కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి యాకయ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మంకాల యాదగిరి, కార్యదర్శి డా. ఈదునూరి వెంకటేశ్వర్లు, తాటికాయల యాకయ్య, ఎంఆర్పీఎస్(టిఎస్) నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి వడ్డూరి కుమారస్వామి, మండల అధ్యక్షులు తడుగుల జనార్ధన్, నాయకులు, కందిక శ్రీనివాస్, మైదం రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్దిష్ట నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ

# సకాలంలో సిఎంఆర్ రైస్ డెలివరీ చేయాలి

మొదటి పేజీ తురువాయి..





సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ పాల్గొన ఆనరు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ వానా కాలం యాసంగి 2022-23 సంవత్సరానికి సంబంధించి మిల్లర్లకు కేటాయించిన ధాన్యం రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి, లక్ష్యం మేరకు సిఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని, సకాలంలో సిఎంఆర్ రైస్ డెలివరీ జరిగే విధంగా కలెక్టర్లు, సంబంధిత శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల సంస్థ మెనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# గ్రామాలకు చేరిన అయోధ్య రాములోరి అక్షింతలు



**వెల్కటూర్, ప్రభాతవార్త :** అయోధ్యలో రామమందిర్ నిర్మాణ ప్రాణ ప్రతిష్ట అక్షంతలు శనివారం వెల్కటూరన మండలంలోని రాజక్కపల్లి, వెంకటాపూర్, కుమ్మరిపల్లే పాశిగామ, వివిద గ్రామాలకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని శ్రీరామ భక్తాంజనేయా స్వామి ఆలయనికి చేరుకున్న అనంతరం శ్రీరాముడు, భరతమాత, హనుమాన్ చిత్రపటాలకు పూజలు చేశారు. మండలంలోని వివిద గ్రామాలలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజక్కపల్లే సర్పంచ్ బోడకుంట రమేష్, పాశిగామ సర్పంచ్ బొప్ప తిరుపతి, వెంకటాపూర్ సర్పంచ్ రాందెని రమ కోమురయ్య, కుమ్మరిపల్లె సర్పంచ్ కొప్పుల విద్యాసాగర్ ఆలయ పూజారులు, వకులాభరణం నరసింహ స్వామి, వకులాభరణం వెంకటేష్, వలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# కరోనా పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణ గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఏయస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సర్జికల్ మాస్కులను పంపిణీ చేశారు. నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్ మాట్లాడుతూ కరోనా వైరస్ జెయన్ 1 వల్ల ప్రాణభయం లేనప్పటికీ, వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రజలు మాస్కులు ధరించి, సానిటైజర్‌తో చేతులు శుభ్రపరుచుకొంటూ, సామాజిక దూరం పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రికి వచ్చే రోగులు తప్పకుండా మాస్కులు ధరించి, జాగ్రత్తలు పాటించాలని ఏయస్ఆర్ సేవా స్వచ్ఛంధ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఉచితంగా సర్జికల్ మాస్కులను అందజేయాలని జిల్లా వైద్యాశాఖ అధికారిని ఈ ప్రకటనలో కోరారు. స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఏయస్ఆర్ సంస్థ సభ్యులు రాము సేవక్, వరికెల నాగరాజులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు అమలు చేసి తీరుతాం

## ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి - ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ఆమలు చేసి తీరుతామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ అన్నారు. శనివారం పెగడపల్లి మండల కేంద్రంతో పాటు నందగిరి గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన సభలో పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజలు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్దితో పని చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల వద్దకు పాలన తీసుకవస్తూన్నామని, నాయకులము కాదని సేవకులమని అన్నారు. అన్ని దరఖాస్తులకు ఒకే పామ్ నింపి ఇవ్వాలని, అధికారులు ప్రజలకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, సర్పంచ్‌లు మేరుగు శ్రీనివాస్, గాజుల రాకేష్, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, జిల్లా ప్రత్యేక అధికారి పిడి లక్ష్మీనారయణ, తహసీల్దార్ ఎం.ఎ పారూఖ్, ఎంపిడివో పుల్లయ్య, ఉప సర్పంచ్ సాగర్ రావు, నాయకులు గజ్జెల స్వామి, బుర్ర రాములు గౌడ్, ఒరుగల శ్రీనివాస్, సంది మల్లారెడ్డి, కడారి తిరుపతి, సింగసాని విజయలక్ష్మి స్వామి, ఇస్లావత్ రవినాయక్, చెట్ల కిషన్, కట్ల సత్తయ్య, చాట్ల విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తాగి వాహనాలు నడిపితే జైలుకే

### -బహిరంగా మద్యం సేవిస్తే కేసులు
### -డీజేలు పూర్తిగా నిషేదం
### -ప్రజలను ఇబ్బందులు పేడితే కఠిన చర్యలు
### -ఎస్సై డి. అంజనేయులు

కోనరావుపేట,ప్రభాతవార్త:



డిసెంబర్ 31ను పురస్కరించుకోని తాగి వాహనాలు నడిపితే జైలుకు పంపించడం జరుగుతుందని ఎస్సై డి.అంజనేయులు అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ డిసెంబర్ 31న సాయంత్రం నుంచడి మండలంలో స్పెషల్ డ్రైవ్‌లు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరకిన బైక్‌లను సీజజ్ చేస్తామన్నారు. మైనర్ పిల్లలకు బైక్‌లు ఇవ్వడంతో ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. వారి బైక్‌లు ఇచ్చిన వారిపై కేసులు నమోద చేస్తామన్నారు. యువత ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడకూడదన్నారు. బహిరంగా ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైనా చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మద్య జరుపుకోవాలన్ని సూచించారు. ఈ సందర్భంగా పోలీసులకు సహకరించి, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా మండల ప్రజలు ఉండాలని ఎస్సై డి.అంజనేయులు కోరారు.

# అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండూరి గాంధీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎవ్వరు ఆందోళన చెందాల్సిన పనిలేదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండూరి గాంధీ అన్నారు. శనివారం గంభీరావుపేట మండలంలోని నాల్గు గ్రామాలలో అధికారులు నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే ప్రభుత్వం రెండు పథకాలను అమలు చేస్తుందన్నారు. అధికారులు నిబద్ధతతో పనిచేసి అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. గ్రామాల్లో అర్హులైన ప్రతీ ఒక్కరు ప్రజాపాలనలోని అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని పేర్కొన్నారు. మండల పరిధిలోని మల్లారెడ్డిపేట, లక్ష్మిపూర్, దమ్మన్నపేట, ముస్తాఫనగర్ గ్రామాలలో అధికారులు ప్రజల వద్దకే పాలన నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలపై ఆయా గ్రామాల్లోని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వివిధ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో తహసీల్దార్ లగిశెట్టి భూపతి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ రాజశేఖర్, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, గ్రామ సర్పంచ్‌లు చెట్టి మహేశ్వరి, లకావత్ మంజుల, సిరిగిరి లక్ష్మిలతో పాటు వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేదల అభివృద్ధి

### -ధూళికట్ట సర్పంచి గొల్లె కావేరి భూమేష్

ఎలిగేడు,ప్రభాతవార్త : కాంగ్రెస్ తోనే పేదల అభివృద్ధి పేదవర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ధూళికట్ట సర్పంచి గొల్లె కావేరి భూమేష్ అన్నారు. శనివారం ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామపంచాయతీ ఆవరణంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుకతో కలిసి ప్రజాపాలన సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలుచేస్తామని హామీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళిక బద్దంగా అమలు చేస్తున్నారు అన్నారు. ప్రజాపాలన సభలో ఒకవెయ్య 94 దరఖాస్తులు ఆరుగ్యారెంటీలకు గాను 264 రేషన్‌కార్డు కోసం దరఖాస్తులను స్వీకరించామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్వర్ణతో పాటు మండల అధికారులు వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, వార్డు సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# శ్రీనివాస్‌గౌడ్‌ను పరామర్శించిన మాజీ ఎంపీ

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని గంగిపల్లి గ్రామంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పంజాల శ్రీనివాస్‌గౌడ్ తల్లి పంజాల శాంతమ్మ శుక్రవారం గుండెపోటుతో మృతిచెందగా, కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు శనివారం సొసైటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ముందుగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కార్పోరేటర్ వాల రామణారావు, జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, మానకొండూర్ సర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్, మాశం సాగర్, బిఆర్ఎస్ నాయకులు పిట్టల మధు, వాల ప్రదీప్‌రావు, రాంసాగర్, మూల కరుణాకర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ముందస్తుగా కేక్ కట్ చేశారు. క్యాలెండర్‌కు సంబంధించిన వివరాలను విద్యార్థులకు వివరించారు. క్రీస్తు పూర్వం, క్రీస్తు శకంకు సంబంధించిన ఆంగ్లమాస సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందస్తు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బోయన్నగారి నారాయణ, ఉపాధ్యాయులు దాసరి శ్రీధర్, తాడూరి సంపత్‌కుమార్, మారేపల్లి రాజు, భాస్కర్, అరవీనలతో పాటు విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని ఈదులగట్టపల్లి, చెంజర్ల, గట్టుదుద్దనపల్లి, దేవంపల్లి గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో 2442మంది అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపీడీవో రాజేశ్వర్‌రావు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దేవా సతీష్‌రెడ్డి, సరితరాఘవరెడ్డి, రమాసంజీవరావు, వేణుగోపాల్, ఎంపీటీసీ నర్సింగరావు, గ్రామశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సెక్యూరిటీ అధికారికి సన్మానం

రామగిరి-ప్రభాతవార్త



సింగరేణి సంస్థ ఆర్జీ-3 లో ఉత్తమ అధికారి అవార్డు తీసుకున్న సీనియర్ సెక్యూరిటీ అధికారి ఇ.లక్ష్మీనారాయణ ను టీబీజీకేఎస్ సెక్యూరిటీ సిబ్బంది ఆధ్వర్యంలో పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సీనియర్ సెక్యూరిటీ అధికారిగా విధులు నిర్వహిస్తూ లక్ష్మీనారాయణ మంచి పేరు తెచ్చుకున్నారని, ప్రతి ఒక్క కార్మికుడు తనని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, శ్రీనివాస్, పొన్నం సదయ్య, బి. శివశంకర్, పి. రామయ్య, చిప్ప సురేష్, కె. రామస్వామి, ఎ. సదానందం, మజాఫర్‌ఖాన్ పాల్గొన్నారు.

# మూడోరోజు 1687 ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలలో మూడోరోజు శనివారం ప్రజల నుండి 1687 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని చింతలపల్లిలో 383, ఎరడపల్లి 687, గద్దపాక 437, ధర్మారం 168 ల దరఖాస్తులు వచ్చాయని, ప్రజాపాలన కేంద్రాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా అయోధ్య రాముడి అక్షింతల శోభయాత్ర

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అయోధ్య శ్రీరాముని అక్షింతల శోభయాత్ర శనివారం రాత్రి గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో ఘనంగా జరిగింది. శ్రీరాముల చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్షింతలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో శోభయాత్రలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. కార్యక్రమంలో జై శ్రీరాం భక్తబృందానికి చెందిన భక్తులతో పాటు పలువురు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదవారి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్, ప్రభాతవార్త



పేదవారి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, కాం గ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల కోసం ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలని వేములవాడ ఎమ్మె ల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని భూషన్ రావుపేట్, అంబారిపేట్ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో మాట ఇచి ్చనట్లుగానే రాష్ట్ర ప్రభుత్వ ప్రమాణ స్వీకారం రోజున అభయహస్తం ఆరు గ్యారెంటీలపై తొలి సంతకం చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం కొలుదీరిన 48గంటల్లోనే ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10లక్షల వైద్యచయ సహాయం వంటి వాటిని అమలు చేశామన్నారు. కథలాపూర్ మండల చిరకాల వాంఛ కలిగోట సూరమ్మ ప్రాజెక్ట్ పనులు త్వరలోనే మొదలుపెడుతామన్నారు. తనను వేములవాడ ఎమె ్మల్యేగా గెలుపించిన ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు సౌజన్యగంగాధర్, సర్పంచ్‌లు గోపు శ్రీనివాస్, కూన సులోచనశ్రీనివాస్, ఎంపీటీసీలు గంగ రాజం, ఆంజనేయులు, నాయకులు నరేష్‌రెడ్డి, బైర దేవ్‌యాదవ్, సత్యనారాయణ, శంకర్, నర్సా రెడ్డిలు పాల్గొన్నారు.

## మూడవ రోజు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణారావు

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలంలోని తేలుకుంట, వడ్కాపూర్ గ్రామాలల్లో శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ 3వ రోజు ప్రజాపాలన ద్వారా గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే విధంగా ఎన్నికల సమయంలో సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో 6 గ్యారంటీలను అమలు చేయడానికి ప్రజల వద్దకే ప్రజాపాలన అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇచ్చిన హామీ ప్రకారం ఆరోగ్యశ్ర 5 లక్షల నుండి 10 లక్షలకు పెంపు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ రెండు హామీలను అమలుపరిచారు. ప్రజాపాలన కార్యక్రమం కింద మహాలక్ష్మీ, రైతుభరోసా, గృహజ్యోతి చేయూత,ఇందిరమ్మ గృహాల పథకం కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన చెప్పారు. గ్రామంలోని ప్రతి కుటుంబం వారి కుటుంబం పరిధిలో రావలసిన పథకాలకు దరఖాస్తులను ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజాపాలన గ్రామసభలో దరఖాస్తులు సమర్పించలేనివారు 2024 జనవరి 6వ తేదీవరకు పంచాయతీ కార్యదర్శికి ఇవ్వాలని సూచించారు. గ్రామంలో అర్హత గల ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొనే విధంగా పంచాయతీ కార్యదర్శి చొరవ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈవో మాధవి,తహసీల్దార్ బషీరుద్దీన్,ఎంపీడీవో వేణుగోపాలరావు,అధికారులతో పాటు పలు శాఖల అధికారులు,ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, సర్పంచ్ సొల్లు పద్మ,శ్యాం,ఎంపీటీసీ కత్తెర్ల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్,దారబోయిన నర్సింగం,కొమ్మ పోచాలు, బండి స్వామి,గొట్టేముక్కల రవీందర్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి,బోట్ల వెంకటేష్,కొంపెల్లి స్వామి, జనప తిరుతిప,మెండ పోచాలు,మంద లక్ష్మణ్,సందనవేణి,అంజి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన సెంటర్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పలు వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా కొత్త లబ్దిదారుల పెన్షన్స్, ఇల్లు, గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంట్ దరఖాస్తులు చేసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన సెంటర్లను కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులతో జరుగుతున్న పనితీరును కార్యక్రమాలు, పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ ్బందులు కలుగకుండా అన్ని రకాలుగా అధికారులు, సిబ్బంది సహకరించాలని సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, పట్టణ, మండలా ధ్యక్షుడు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్, కౌన్సిలర్లు బలిజ పద ్మరాజరెడ్డి, ఆడెపు కమలమధు, పోగుల ఉమారాణి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త:



ఈనెల 27 నుండి 28 వరకు యాదద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించిన ఇండోర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి జూనియర్, సీనియర్ తైక్వాండో చాంబర్ షిప్ పోటీలను రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహించగా జిల్లాకు చెందిన పలువురు పాల్గొని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్‌కు చెందిన సన్‌రైజ్ తైక్వాండో అకాడమీకి చెందిన సీనియర్ ప్లేయర్స్ పాల్గొని 8 బంగారు పథకాలు కైవసం చేసుకున్నారు. వీరు జనవరిలో రాజస్థాన్‌లో నిర్వహించే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారు. జాతీయ స్థాయికి ఎంపికైన సీనియర్ ప్లేయర్స్ సంతోష్, సతీష్‌కుమార్, రాజేందర్, లహరి, శ్రీజ, రమ్య, నాగమణి, అంజలి లను ఉమ్మడి జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి గందె సంతోష్, జిల్లా అద్యక్షులు డా. దొంతుల మనోహర్, కొల గంగారాంలు అభినందించారు.

## జూనియర్ కళాశాలలో నగదు బహుకరణ

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన శ్రీనివాస మెమోరియల్ ట్రస్టు ఆద్వర్యంలో నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ సంవత్సరంలో గణితంలో కె. చరిష్మా 150/150 మార్కులు, ఎస్. వన్య 150/150 మార్కులు, సు. విశాలి 150/150 మార్కులు సాధించడంతో ఒక్కొక్కరికి 1000రూపాయల నగదును ట్రస్టు పూర్వ విద్యార్థులు హరిప్రసాద్ కుమార్,స్వామి రమణారెడ్డి, పి. రమేష్, బి. హరిప్రసాద్, డి. సత్యనారాయణ, డి. భాగ్యలక్ష్మి, సౌజన్య, మహేష్ లుఅందజేశారు. బైపిసిలో టాపర్‌గా నిలిచిన శశి, కామర్స్ టాపర్ అభిరామ్, హిస్టరిలో టాపర్ వం శీలకు ఐదువందల రూపాయల చొప్పున నగదు బహుమతులను అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లక్ష్మణ్‌కుమార్, ఎల్. కనుకయ్య, ఎ. ఐలయ్య, మనోహర్‌స్వామి,



భరణి, రాజమౌళి, రాజశేఖర్, రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## పెన్షనర్లకు డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పెన్షనర్ల సమస్యల సత్వర పరిష్కారానికి పెన్షనర్స్ డైరెక్టరేట్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరిఅశోక్‌కుమార్ అన్నారు. శనివారం కోరుట్ల డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం కోసం ప్రత్యేకంగా పెన్షనర్స్ కోసం పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, ప్రతి నెల 1వ తేదిన పెన్షన్‌లు డబ్బులు అందించడం, పెండింగ్ డీఏల, మెడికల్ రియంబర్స్‌మెంట్స్ బిల్లులు మంజూరీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్‌మోహన్, ఉపాధ్యక్షుడు ఎండి.సైపొద్దీన్, కార్యదర్శి లక్ష్మీకాంతం, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాయిజీనియస్ హైస్కూల్‌లో ప్రొఫెషనల్ డే వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త




పట్టణంలోని సాయిజీనియస్ హైస్కూల్‌లో శనివారం ప్రొఫెషనల్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వృత్తుల వేషధారణలో అందంగా ముస్తాబై అందర్నీ ఆకట్టుకున్నారు. మన దైనందిక జీవితంలో ఉండే మనకు ఉపమోగపడే వృత్తులైనా రైతులు, వడ్రంగి చేతి వృత్తులు, చేనేత, ప్లంబర్, మెకానిక్, ఎలక్ట్రికల్స్, కర్మచారులు, గౌడ్స్, డాక్టర్స్, టీచర్స్‌తో పాటూ పలు రకాల వృత్తుల వేశాధారణలతో తమ తల్లిదండ్రులు దైనందిక కార్యక్రమంలో చేసే పనులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక అవసరాలపై అవగాహనలో భాగంగా వివిధ వృత్తుల గురించి వారు పడే కష్టాల గురించి విద్యార్థులకు వివరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. భవిష ్యత్తులో మంచి వృత్తుని ఎన్నుకొని జీవితంలో మంచిగా స్థిరపడాలన్నారు. విద్యార్థులు రైతుల వృత్తి, వ్యవసాయంలో ఉన్న కష్టనష్టాలను పూసగొచ్చినట్లు వివరించారు. అందంగా ముస్తాబయి వచ్చి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చౌకి రమేష్ సుధా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆరుగ్యారంటీల అమలు నిరంతర ప్రక్రియ

**లక్షతో పాటు తులం బంగారం అందజెస్తాం**

**బీడి కార్మికులకు అంక్షాలు లేకుండా పెన్సన్ అందజెస్తాం**

**ప్రతి పక్ష నాయకులు ఆరు గ్యారంటీలపై అపోహలు సృష్టిస్తున్నారు**

**ఎమ్మెల్సి జీవన్ రెడ్డి ద్వజం**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :
ఆరుగ్యారంటీల అమలు నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్సి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పోలాస గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని అయన సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం కల్పించే సంక్షేమ కార్యక్రమాలను లబ్దిదారుల అర్హతకు అనుగూనంగా అందజేయాడానికే ప్రజా పాలనను నిర్వహిస్తున్నమని, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథాకలు అందజెస్తా మన్నారు. కాంగ్రేస్ పార్టీ ఎన్నికలలో పేర్కొన్న విదంగా . ఆరు గ్యారంటీలలో బస్సు ప్రయా ణం, వైద్యంలో ఉచితం 48 గంటలలోనే ప్రారంభిం చామన్నారు. అరు గ్యారంటీ వంద రోజులలో ప్రారంబి స్తామన్నారు. వివాహం అయిన ప్రతి అడబిడ్డకు 2500 పెన్సన్, ఇస్తామని, విద్యార్థు లకు 3 లక్షల రూలు అందజేస్తామని, నిరుపేదలకు అండగా కాగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజెంగి నందయ్య, రాజెందర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య ఆనందంతో నిర్వహించుకోవాలి

**- రోడ్లపై డీజేలతో డాన్సులు, కేక్‌లు కట్ చేయరాదు**

**- వాహనాలపై ట్రిబుల్ రైడింగ్ చేస్తే బైకులు సీజ్ చేస్తాం**

**- పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్**



పెద్దపల్లి, ప్రభాతవార్త.
ఈ నెల 31న రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పెద్దపల్లి డివిజన్ పరిధిలోని పట్టణాల్లో, మండల కేంద్రాల్లో, గ్రామాల్లో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌లు ముమ్మరంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి వద్దనే ఆనందంగా గడుపుకోవాలని పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్ తెలిపారు. డిసెంబర్ 31 నాటు రాత్రి తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి భద్రత, ప్రమాద నష్ట నివారణ దృష్ట్యా పోలీసు వారి తరపున సూచనలు చేశారు. మహిళలు, పిల్లలు త్వరగా ఇళ్లకు చేరుకోవాలని, రాత్రి పూట బయట తిరిగి అవస్థలు పడవద్దని, ఎవరన్న అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే 100కు కాల్ చేసి చెప్పాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, అలా నడిపే వ్యక్తుల గురించి డివిజన్ వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అధిక వేగంతో వాహనాలు నడపటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని, మైనర్ యువకులకు బైక్‌లు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరుగవచ్చని, తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైక్‌లు ఇవ్వవద్దని, పట్టుబడితే వాహనం ఇచ్చిన వారి మీద కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని, అధిక శబ్దాలను చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడపరాదని, గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదని అన్నారు. ఒంటి గంట తరువాత అనవసరంగా బయట వాహనాల మీద తిరిగితే, వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పోలీసు శాఖ తీసుకునే ముందస్తు రక్షణ చర్యలకు ప్రజలు సంపూర్ణ సహాయ, సహకారాలు అందించాలని కోరారు.

## పొలంపల్లి పౌరహక్కుల దినోత్సవం..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:
మండలంలోని పోలంపల్లి గ్రామంలో సర్పంచ్ బొజ్జ తిరుపతి ,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆక్బర్ ఆద్వర్యంలో శనివారం పోలంపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్స వంను నిర్వహించారు.ఈసందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను ప్రతి ఒక్కరూ పొందాలని సూచించారు.అందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అద్యక్షుల పారునంది జలపతి మాట్లాడుతూ గత 50 సంవత్సారాలుగా ఎస్సీలకు సర్పంచ్ రిజర్వేషన్ లేదని సభ దృష్టికి తీసుకరావటం జరిగిందని,అదికంగా ఎస్సీ జనాభా ఉన్న మాకు రిజర్వేషన్ సర్పంచ్‌గా పోటీ చేయుటకు అవకాశం కల్పించాలని అదికారులను కోరారు,దళితులకు ఇది వరకు ఉన్న భూములకు పట్టా సర్టిఫికెట్స్ ఇచ్చి,పాస్ బుక్‌ల ఇవ్వాలని కోరారు.ఈకార్యక్రమంలో యంపీటీసీ బండారు రమేష్ దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అర్హులకు ఆరు గ్యారెంటీలు అందజేస్తాం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబాలకు ఆరు గ్యారెంటీలు అందజేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలంలోని గుర్రాంపల్లి గ్రామంలో, పెద్దపల్లి పట్టణంలోని 16, 17వ వార్డులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 3వ రోజు ప్రజా పాలన ద్వారా గ్రామ సభలు నిర్వహించి, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే విధంగా ఎన్నికల సమయంలో సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేయడానికి ప్రజల వద్దకే ప్రజా పాలన అనే నినాదంతో ఈ కార్యక్రమాలను నిర్వహించడంజరుగుతుందని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ప్రభుత్వ అధికారులు, జడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సెలర్లు, తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామాల వార్డు ప్రజలున్నారు.

## డిసెంబర్ 31 సాయంత్రం నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**- ఎస్ఐ శ్రీధర్**



ఓదెల, ప్రభాత వార్త:
డిసెంబర్ 31న నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవాలని, రాత్రి నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని ఎస్ఐ శ్రీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... పెద్దపల్లి ఏసిపి ఎడ్ల మహేష్ సూచనల మేరకు మండల కేంద్రంలోని గ్రామాల్లో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లు ముమ్మరంగా నిర్వహించడం జరుగుతుందని, ముఖ్యంగా యువకులు ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. ఇంతేకాకుండా ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని అని అన్నారు. ఆజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని, ఈ ప్రమాదంలో అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని హుజురాబాద్ డివిజన్ పరిధిలో ఎవరైనా కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందస్తుగా అనుమతి పోలీసుల నుండి తీసుకోవాలని, అనుమతి లేకుండా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించిన వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన సమయం వరకే మద్యం విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే వారి షాప్ సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున వాటిని అరికట్టడం కోసం డ్రంక్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తామని అన్నారు.

# జగిత్యాల వార్త

## ఎమ్మెల్సీ రమణను కలిసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్


జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణను వారి నివాసంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## రైస్ మిల్లర్లు సిఎంఆర్ బకాయిలు చెల్లింపులు వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్లను అదేశించిన పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**




జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :
హైదరబాద్ నుండి పౌరసరఫరాల కమిషనర్‌రేట్ వీడియో కాన్ఫరెన్‌లో తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పౌర సరఫరాల కమిషన్ చౌహన్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లా కలెక్టర్లతో సిఎంఆర్ బకాయిలు చెల్లింపులు వేగవతంగా పూర్తి చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్లను అదేశించారు. జగిత్యాల జిల్లా విడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా మేనేజర్ హాథిరాం పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో బస్ డిపో ఏర్పాటుకు కృషి చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొండి సతీష్ వినతి పత్రం అందజేశారు. శనివారం సచివాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి విన్నవించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు ద్వారా రిమోట్‌ఏరియాలకు బస్ సౌకర్యం కల్పించే అవకాశం ఉంటుందని, ముఖ్యంగా జిల్లా కేంద్రంలో చదువుకోవడానికి, చిన్న చిన్న ఉద్యోగాలు చేయడానికి వచ్చే యువతకు ఉపయోగకరంటా ఉంటుందని మంత్రికి వరించారు. దీనికి మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంకే రాంమ్మూర్తి, బొడ్డుపల్లి సంపత్, రాజు, రవి, నారాయణ, రాజేందర్ తదితరులున్నారు.

## హరిపురంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ

ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండలం హరిపురం, మైదంబండ గ్రామాల్లో శనివారం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మంథని ఆర్డీఓ హనుమ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తుల చేసుకునే సమయంలో ఫారం ఫిల్ చేసిన విధానంపై ఆయన ప్రజలకు సూచనలు చేశారు. ప్రజలందరికీ దరఖాస్తు ఫారంలు సకాలంలో అందించాలని, దరఖాస్తుల ఫారాల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారులు ప్రవీణ్ రెడ్డి, జి.శ్రీనివాస్, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, తహశీల్దార్ రాజేశ్వరీ, ఎంపిఓ వేణు మాధవ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ జి.ప్రణవ్, సర్పంచ్‌లు వేల్పూరి సంపత్ రావు, నెత్తెట్ల మహేందర్, సిసి తిరుపతి, కార్యదర్శులు ప్రవళిక, జీవన్ ప్రసాద్, సంతోష్, ప్రేమలత, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులున్నారు.

# మెట్‌పల్లి-వాల్గొండ బస్సు రూట్ పునరుద్దరించాలని వినతి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి, ముత్యంపేట, రాఘవపేట్, మొగిలిపేట్, ఓబులాపూర్, సంగెం శ్రీరాంపూర్, కొత్త పాత దాంరాజ్‌పల్లి గ్రామాల మీదుగా వాల్గొండ గ్రామానికి ఆర్టీసి పల్లె వెలుగు బస్సు సౌకర్యం పునరుద్దరణ చేయాలని కోరుతూ మల్లాపూర్ మండల్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి బోయిని హన్మండ్లు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, సుప్రీంకోర్టు న్యాయవాది కొమొరెడ్డి కరంచంద్‌ల దృష్టికి శనివారం తీసుకెళ్ళగా... సానుకూలంగా స్పందించిన కరంచంద్ వెంటనే మెట్‌పల్లి డిపో మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడి మెట్‌పల్లి-వాల్గొండ రూట్ బస్సు సౌకర్యం కల్పించే విధంగా అధికారులతో మాట్లాడుతానని తెలిపారు. అనంతరం మెట్‌పల్లి బస్‌డిపో మేనేజర్‌తో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాకినపల్లి రాములు, పల్లికొండ ప్రవీన్, మాజీ ఎంపిటిసి భీమన్న,ఆఫీస్ ఇంచార్జి మహ్మద్ షరీవుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## జ్ఞానోదయలో ఘనంగా ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాల, పిజీ కళాశాలలో కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ విద్యార్థిని, విద్యార్థులతో కలిసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, డైరెక్టర్ బండారి కమలాకర్, బత్తిని మహేంధర్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలోని వివిధ వార్డుల్లో జరిగినటువంటి ప్రజాపాలన కార్యక్రమాల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించినటువంటి ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అధికారులు పారదర్శకంగా పనిచేసి ప్రజలకు మేలు చేసే విధంగా వ్యవహరించాలని గత ప్రభుత్వంలో పనిచేసిన విధంగా చేస్తే కుదరదని రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కా ంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అంటే ఇది ప్రజల ప్రభుత్వం అని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని అధికారులు ఇందుకు పూర్తిగా సహకరించాలని అధికారులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, సదానందచారి, షేక్ అహ్మద్, జెట్టి లక్ష్మణ్, తుమ్మనపల్లి రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కు ప్రజల నుండి అనూహ్య స్పందన

### - మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ

చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం చెపట్టిన ప్రజా పాలనకు ప్రజల నుండి రోజు రోజుకు అనూహ్య స్పందన లభిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అన్నారు. ఈ మేరకు స్పెషల్ ఆఫీసర్ నరేందర్ కమీషనర్ పి. శాంతికుమార్ ఆద్వర్యంలో 8,10,12 వార్డులలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి వారు సందర్శించి



మాట్లాడారు. అభయహస్తం దరఖాస్తు ఫారములు పట్టణ ప్రజల సౌకర్యార్థం వార్డుల వారిగా ఉన్న కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు డబ్బులు వెచ్చించి కొనవద్దని సూచించారు. డిసెంబర్ 31న, జనవరి 1న ప్రభుత్వ సెలువులు ఉండడంతో జనవరి 2న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ యాదవిధిగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌లు రాజన్నల ప్రణీత రాజు, కొత్తూరి స్వతంత్రభారతి, దండె జమున, మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్ కుమార్, మున్సిపల్ ఎఇ రాజేశం, నాయకులు కొత్తూరి నరేష్, దండెక్రిష్ణ, రాజన్నల రాజు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



'ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్, జగ్గాసాగర్, మేడిపల్లి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్, అలాగే మండలంలోని జగ్గాసాగర్, ఆత్మకూర్ గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలతో పాటు పట్టనంలోని 11వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావలు శనివారం పాల్గొన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ప్రభుత్వ అందిస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తోటి కార్మికుని అండగా యూనియన్ సభ్యులు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్ అండ్ పిఒపి వర్కర్స్ యూనియన్ సభ్యుడు చిలుక మనోజ్(విక్కి) ఇటీవల కొన్ని రోజుల క్రితం మృతి చెందగా దాతలు, సంఘ సభ్యుల సహకారంతో రూ.10వేలను ఆర్థిక సాయంగా శనివారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఏశమేని గణేష్, ఉపాధ్యక్షుడు పొన్నాల ఏల్లేష్, చౌదరి శివకుమార్, కోశాధికారి మాతంగి శ్రావణ్, సహాయ కార్యదర్శులు ఎస్కెగౌడ్, రైటర్ అంకమల్ల మహేష్, మారంపల్లి రాజశేఖర్, నక్క అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను సందర్శించిన జువ్వాడి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో రెండు రోజుల నుండి జరుగుతున్న మాజీ మంత్రి, స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు శనివారం సందర్శించారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని క్రీడలతో యువతకు బంగారు భవిష్యత్ ఉంటుందని తెలిపారు. క్రీడలతో మానసిక శారీరాకోల్లాసంతో పాటు స్నేహభావం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పూదరి రాముగౌడ్, అల్లూరి మహేంధర్‌రెడ్డి, రాంప్రసాద్, దుర్గం శేఖర్, సోమిడి శివ, రాజశేఖర్, గద్దెల భరత్, రమేష్, బర్ల సూరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయోధ్య రాముడి పూజిత అక్షింతలు, ఉత్సవ విగ్రహం శోభాయాత్ర

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ఘనంగా శ్రీరాముడి అక్షింతలు, సీతారాముల ఉత్సవ విగ్రహాల ఉరేగింపు శోభాయాత్రని హనుమాన్ దీక్షా పీఠం, రేగుంట గ్రామ ప్రజల ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ఊరేగింపు శోభయాత్ర నిర్వహించారు. అయోధ్య రాముల వారి గుడి నిర్మాణం, సీతారాముల చరితను తెలిపే డిజె పాటలతో రామనామ స్మరణతో గ్రామంలో వీధి వీధినా శోభయాత్ర నిర్వహించగా భక్తులు నృత్యాలు చేస్తూ గ్రామ ప్రజలు రాముడి ఉత్సవ విగ్రహాలను, పూజిత అక్షింతలను దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొన్న నర్సింగరావు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా, ఎర్దండి,తిమ్మాపూర్ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావులు శనివారం పాల్గొన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించినటువంటి ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో భాగంగా ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా డబ్బా గ్రామానికి చెందిన రమ్య అనే కబడ్డీ ప్లేయర్‌కు ఉన్నత స్థానంలో కబడ్డీ ఆడటానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకుని



రూ.4వేల నగదును జువ్వాడి కృష్ణారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్‌లు భూస రాజేశ్వర్, సల్ల సునీల్, లోక నరేంధర్‌రెడ్డి, శంకర్, జెట్టి లింగం, నర్సక్క, అలాల వెంకట్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో విస్తృతంగా డ్రంక్ డ్రైవ్, వాహనాల తనిఖీలు...

**- రోడ్లపై టపాసులు, మైకుల సౌండ్‌తో ఇబ్బంది పెట్టొద్దు**
**- సిరిసిల్ల పట్టణ సిఐ ఉపేందర్**

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 30, ప్రభాతవార్త ః



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నట్లు సిరిసిల్ల పట్టణ సిఐ ఉపేందర్ వెల్లడించారు. శనివారం ఆయన మాట్లాడుతూ మైనర్ యువకులకు బైకులు ఇవ్వడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దని పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అధిక వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అధిక శబ్దాలు చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడుపరాదని, గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం వాహనాలతో ర్యాలీగా వెళ్ళవద్దని సిఐ తెలిపారు. రోడ్లపై టపాసులు కాల్చడం, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టవద్దన్నారు. డిజెలు నిషేదించడం జరిగిందని నిబందనలకు విరుద్దంగా డిజెలు వాడినట్లు అయితే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాత్రి సమయంలో త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్‌లను తీసివేసి వాహనాలు నడుపుతూ శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలను సీజ్ చేస్తామని చెప్పారు. బహిరంగ ప్రదేశంలో మద్యపానం నిషేదించడం జరిగిందని బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరాన్ని ఆనందోత్సహాల మధ్య జరుపుకోవాలని ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండ ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. ఆదివారం సాయంత్రం నుంచి పట్టణంతో పాటు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు, పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు సిఐ ఉపేందర్ తెలిపారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ఎస్ రాజులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన ఉండాలి

**- సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ఎస్ రాజు**

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 30, ప్రభాతవార్త ః





విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలు, సిగ్నల్స్‌పై అవగాహన ఉండాలని సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ఎస్ రాజు అన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలోని సిద్దార్థ పాఠశాలలో సిరిసిల్ల పట్టణ పోలీస్ వారి ఆద్వర్యంలో విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎద్యుకేషన్ క్లాసెస్‌లో బాగంగా ట్రాఫిక్ నియమాలు, సిగ్నల్స్, సైన్ బోర్డ్స్, ఎంవి యాక్ట్, హెల్మెట్, వాహనాల చట్టాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ రాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ట్రాఫిక్ నియమాలపై, సిగ్నల్స్ పై అవగాహన కలిగి ఉంటే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చున్నారు. రోడ్డు భద్రతా తరగతుల కార్యక్రమాల ద్వారా జిల్లాలోని విద్యార్థినీ విద్యార్థులకు వాహనాల చట్టాలపై, ట్రాఫిక్ నియమాలపై చైతన్యపర్చడం జరుగుతుందన్నారు. విద్యార్థులు హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ పై వారి తల్లిదండ్రులకు, బందువులకు, స్నేహితులకు అవగాహన కల్పించాలని రాజు చెప్పారు. అనంతరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో బాగంగా ట్రాఫిక్ నియమాల పరీక్ష నిర్వహించి అందులో మొదటి, రెండవ, మూడవ స్థానంలో వచ్చిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో సేఫర్ ఇండియాన్ రోడ్, ఇండియన్ యూత్ సెక్యూర్ ఆర్గనైజర్ అనే ఎన్జీఓ, సిద్దార్థ పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వ్యాప్తంగా పెండింగ్ సమస్యలను పరిష్కరించండి

**- డైరెక్టర్లను కలిసి కోరిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి వ్యాప్తంగా పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డైరెక్టర్లను ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోరారు. హైదరాబాద్‌లోని సింగరేణి హెడ్ ఆఫీస్‌లో డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ పా బలరాం నాయక్ ఐఆర్ఎస్, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్‌లు కలిసి సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. రామగుండం రీజియన్, శ్రీరాంపూర్ ఏరియాలో సురక్షిత మంచినీటి సౌకర్యం కోసం రాపిడ్ గ్రావిటీ ఏర్పాటు కోసం గతంలో ఐఎన్‌టియుసి పోరాటాల ఫలితంగా 20 కోట్ల రూపాయలు మంజూరు అయిన ఇప్పటి వరకు టెండర్ ప్రక్రియ పూర్తి కాలేదని, దానిని వెంటనే పూర్తి చేసి కార్మికులకు సురక్షిత మంచినీటి సౌకర్యం అందించాలని కోరారు. అలాగే సింగరేణి మెడికల్ బోర్డులో జరిగే అవినీతిని అరికట్టి పారదర్శకంగా మెడికల్ బోర్డు నిర్వహించాలని, అలాగే సింగరేణి వ్యాప్తంగా ఉన్న పలు కార్మికుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సెంట్రల్ క్యాంపెనింగ్ ఇన్‌ఛార్జి వికాస్ కుమార్ యాదవ్ ఉన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఎంపీడీఓ శంకర్**

రుద్రంగి ప్రభాతవార్త :

ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శంకర్ అన్నారు. శనివారం రుద్రంగి మండలంలోని రూప్లానాయక్‌తండా గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అరుగ్యారంటీలకు గ్రామస్తుల నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అరుగ్యాంటీలకు గ్రామస్తుల నుండి జనవరి 6వ తేది వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజలు దరఖాస్తులను పతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగి నిర్ణిత సమయంలో గ్రామ ఇంచార్జులకు అందించి రసీదు పొందలన్నారు. ఈ కార్యకమ్రంలో సర్పంచ్ భూక్య సరిత, ఎంపీఓ సుధాకర్‌లతో పాటు అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల వార్త



## ఆటో కార్మికులకు న్యాయం జరిగేలా కృషి చేయాలి

**జిల్లా ఆటో యూనియన్ గౌరవధ్యక్షుడు బోల్లి రాంమ్మోహన్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



రాజన్న సిరిసిల్ల ఆటో యూనియన్ కార్మికుల సమస్యలు పరిష్కరించి న్యాయం జరిగేలా కృషి చేయాలని జిల్లా ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు బొల్లి రాంమ్మోహన్ అన్నారు. శనివారం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళకు వినతి పత్రంకు గౌరవఅధ్యక్షుడు బోల్లి రాంమ్మోహన్ అందజేశారు. ఈ సందర్భంగా రాంమ్మోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంతో ఉచిత బస్సు సౌకర్యంతో ఆటో కార్మికులకు ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకో వెళ్లి న్యాయం జరిగేలా చర్యలు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన అందించడంలో ఆటో కార్మికులకు న్యాయం జరగడం లేదని అన్నారు. నిత్యం ఎంతో మంది వారి గమ్య స్థానాలకు చేర్చడంలో కీలక పాత్ర వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల అధ్యక్షుడు చక్రపాణి, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామస్తులకు అవగాహన

రుదర్రంగి ప్రభాతవార్త :



రుద్రంగి మండలం రూప్లానాయక్‌తండా గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు ఎంపీడీఓ శంకర్, అధికారులు వివరించారు. ఈ కార్యకమ్రంలో సర్పంచ్ భూక్యత, అధికారులు, గ్రమస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య క్షత్రియ సంఘం కార్యవర్గం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో ఆర్య క్షత్రియ సంఘ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిలువేని రవి, ఉపాధ్యక్షులుగా లోకటి తిరుపతి, కార్యదర్శిగా బోరుగాయ ప్రసాద్, కోశాధికారిగా ఉగిలే సత్తయ్య, కార్యదర్శులుగా లింగంపల్లి బాపు, నర్సింగం ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని గ్రామ కుల సంఘ సభ్యులు అభినందించారు.



# విలీనం చేసిన ఏడు గ్రామాలను పంచాయితీలుగా కొనసాగించాలని తీర్మానం

**- మరమగ్గాలకు 90 శాతం విద్యుత్ రాయితీ ఇవ్వాలి**

**- 18 అంశాలకు సమావేశంలో ఆమోదం**

**- సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి**



**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** సిరిసిల్ల మున్సిపల్‌లో విలీనం చేసిన ఏడు గ్రామాలను తిరిగి గ్రామ పంచాయితీలుగా కొనసాగించేలా పరిపాలన సౌలభ్యం కల్పించాలని ప్రభుత్వానికి పంపుతూ తీర్మాణం చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి తెలిపారు. మున్సిపల్ సాదారణ సమావేశం చైర్‌పర్సన్ కళా చక్రపాణి అద్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్బంగా సమావేశంలో జరిగిన అంశాలపై చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్దిని దృష్టిలో పెట్టుకుని రూపొందించిన 18 అంశాలతో కూడిన ఎజెండాను సాదారణ సమావేశంలో సభ్యులు ఆమోదించడం జరిగిందన్నారు. పార్కులు, జంక్షన్‌లు, సెంట్రల్ మీడియన్స్, గ్లీనరీ వైకుంఠదామాలు, గ్రీనరీ ప్రకృతి వనాలు తదితరు పనుల నిర్వహణ నిమిత్తం టెండర్లు నిర్వహించాలని తీర్మాణించినట్లు తెలిపారు. రాజీవ్ నగర్ ప్రజల కోరిక మేరకు అంబాభవాని దేవాలయంకు ఇంటి నెంబర్ కేటాయించడం, ప్రత్యేక పారిశుద్య నిర్వహన పనులపై చర్చించి తీర్మాణించినట్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఇందిరనగర్, బివై నగర్, పద్మనగర్ ప్రాంతాలలో ప్రభుత్వ పట్టా భూములు పొందిన లబ్దిదారులకు క్రయవిక్రయాలు చేసుకునే వీలు కల్పించేలా మిగతా అన్ని యజమాన్య హక్కులు కలిగేలా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మాణం చేయడం జరిగిందన్నారు. అలాగే 2018లో సిరిసిల్ల మున్సిపల్‌లో విటీనం చేసిన 7 గ్రామాలను తిరిగి గ్రామ పంచాతీలుగా కొనసాగించేలా తీర్మాణం చేసి ప్రభుత్వానికి పంపుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాలలో ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనలకు సంబందించి తీర్మాణాలు చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్ కౌన్సిలర్లు, అదికారులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌గిరి చేజారకుండా.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చెక్



**- 23 మంది కౌన్సిలర్ల సంతకాలతో.. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం సమర్పణ**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో అధికార దాహం కోసం అంటుకున్న రాజకీయ కుంపటి.. రెండు వర్గాలలో ఇంకా పొగసురూతునే ఉంది. 20 మంది కౌన్సిలర్ల సంతకాలతో శుక్రవారం జిల్లా డిఆర్‌వోకు ఆవిశా వ్వస తీర్మాణ పత్రాన్ని అందజేసిన 23వార్డు కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య అందజేయగా, శనివారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటిల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి 23మంది కౌన్సిలర్లు సంతకం చేసిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి బృందం కలెక్టర్‌కు అందజేసారు. ఎమ్మెల్యే, కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో వార్డు కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య ఇచ్చిన ఆవిశ్వాస తీర్మాణం పరిగణలోకి తీసుకోవద్దని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసారు. 30మంది కౌన్సిలర్లలో 23మంది కౌన్సిలర్లు చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు వైపే ఉన్నరంటూ శాసనసభ్యుడు కౌశిక్‌రెడ్డి వినతి పత్రంలో పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ గుర్తు మీద గెలిచిన పొనగంటి మల్లయ్య సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. బిఆర్‌ఎస్ పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేసిన పొనగంటి మల్లయ్య కౌన్సిలర్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతికి ఇచ్చిన వినతి పత్రంలో కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తన నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలలో రాజకీయంగా చిచ్చుపెట్టి, లబ్దిపొందాలని చూస్తున్నది, దానికి నియోజకవర్గ ప్రజలే సమాదానం చెబుతారని, జమ్మికుంట మున్సిపాలిటీలో చైర్మన్ రాజేశ్వర్‌రావుకే పూర్తి మెజార్టీ సభ్యుల మద్దతు ఉన్నదని, మున్సిపాలిటీ చెజారిపోదని కౌశిక్‌రెడ్డి ప్రత్యేక్షంగా దిగి చెక్‌పెట్టారు. జమ్మికుంట మున్సిపాలిటీలో ఉన్నదే 30మంది కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య వెంట ఆవిశ్వాస తీర్మాణంలో సంతకాలు పెట్టింది 20మంది కౌన్సిలర్లు.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి, రాజేశ్వర్‌రావుకు మద్దతు తెలిపింది 23మంది మద్యలో 13మంది ఎలా పుట్టుకొచ్చారన్నది ప్రధాన అంశంగా పట్టణంలో చర్చగా మారింది. రాజేశ్వర్‌రావుకు మద్దతు ఇచ్చినవారే.. కౌన్సిలర్ పొనగంటి మల్లయ్యకు ఆవిశ్వాస పత్రంలో సంతకాలు పెట్టిన వారిలో ఉన్నారు. 20మంది సంతకాలు పెట్టిన కౌన్సిలర్లలో హైద్రాబాద్ క్యాంపుకు 18మంది మాత్రమే బయలదేరి వెళ్లినట్లు తెలిసింది. వ్యక్తిగత కారణాల వల్ల మరో నలుగురు కౌన్సిలర్లు మార్గమద్యం నుండే జమ్మికుంటకు తిరిగివచ్చారు. తిరిగి వచ్చిన కౌన్సిలర్లు జమ్మికుంటలో ఉండిపోయిన కౌన్సిలర్లు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, చైర్మన్ రాజేశ్వర్‌రావు వెంట ఉండి, శనివారం కరీంనగర్ కలెక్టర్ ఎదుట హజరైనారు. హైద్రాబాద్ క్యాంపులో ఎంతమంది ఉన్నరన్నది ప్రశ్నగా మారింది. ఒక క్యాంపు అక్కడ నిర్వహిస్తుండగా, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో మరో క్యాంపు జమ్మికుంటలోనే నిర్వహిస్తున్నట్లు తెలియవచ్చింది. నిన్న, మొన్నటి వరకు జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్దిలో ముందడుగా వేస్తూ, అందరు బిఆర్‌ఎస్ పార్టీకి చెందినవారే కావడంతో ఏ అరమరికలు లేకుండా పరిపాలన సవ్యంగా సాగిపోయింది. రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే, రాజకీయంగా పదవుల మీద అసక్తి పెంచుకున్న నాయకులు, జిల్లా పరిషత్, మున్సిపాలిటీలు, మండల ప్రజాపరిషత్‌లపై రాజకీయంగా ఆవిశ్వాస కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కేవలం ఇంక 13మాసాల కాల పరిమితి మాత్రమే మున్సిపాలిటీలో మిగిలి ఉన్నది. ఈ 13మాసాల కాలవ్యవదిలో ఎవరు కొత్తగా అధికారం చేపట్టిన మున్సిపల్ పరిపాలన నియమావళి అర్దం కావడానికే ఆరు మాసాలు పడుతుంది. పుణ్య కాలం గడిచిపోతుంది. పట్టణ అభివృద్దికి ఒరుగదేమున్నదని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ 30మంది కౌన్సిలర్లకు మా వార్డుల అభివృద్ది కావాలా..? లేక వారికి అధికారం కావాలో.. తెల్చుకుంటే రేపు రానున్న రోజుల్లో మేము సైతం మా మనోభావాలను మార్చుకుంటామని ప్రజలు బాహటంగా అంటున్నారు.

**అర్ధరాత్రి అధికారుల చెక్కుల పంపిణీపై కౌశిక్‌రెడ్డి కలెక్టర్ ఫిర్యాదు...** నిన్న మొన్నటి వరకు రాష్టంలో అధికారంలో 10సంవత్సరాల పాటు ప్రజాసంక్షేమానికి పాటుపడిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుపేద ఆడబిడ్డలకు ఆర్థికంగా చేయుతలో భాగంగా కళ్యాణలక్ష్మి చెక్కులను ఎన్నికల సమయంలో పంచడానికి నిబంధనలు అడ్డువచ్చాయి. ఎన్నికలు జరిగి నెల రోజులు గడిచినప్పటికి చెక్కుల పంపిణీకి స్థానిక శాసనసభ్యుడు కౌశిక్‌రెడ్డి ఏర్పాట్లు చేసుకోగా, జిల్లా కలెక్టర్, ఆర్డివో, ఉన్నతాధికారుల ఆధేశాల మేరకు చెక్కుల పంపిణీ జరగలేదు. శనివారం అర్ధరాత్రి కళ్యాణలక్ష్మి చెక్కులను తహసిలార్ద్లు లబ్దిదారుల ఇండ్లకు వెళ్లి చెక్కుల పంపిణీ చేయడంపై కౌశిక్‌రెడ్డి నిరసన వ్యక్తం చేసారు. ప్రజలకు చెక్కులు అందజేయడం హర్షించదగ్గ విషయం అయినప్పటికి రాజ్యాంగబద్దంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన తనకు అవకాశం రాకుండా కాంగ్రెస్ నేతల ఒత్తిడి మేరకు అధికారులు తలొగ్గడం దురదృష్టకరమన్నారు. ప్రొటోకాల్ నిబంధనలను పాటించని జమ్మికుంట తహసిల్దార్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు చేసారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎంపిపిలు, జెడ్పిటిసిలు, మున్సిపల్ చైర్మన్, సర్పంచులు ఎవరికి తెలియకుండా చెక్కులు పంపిణీ చేయడంపై విచారణ జరిపించాలన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట కార్యదర్శి బండ శ్రీనివాస్, కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, ఎంపిపి దొడ్డె మమత, వీణవంక ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, హుజురాబాద్ ఎంపిపి ఇరుముల్ల రాణిసురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, బిఆర్‌ఎస్ నేతలు చొక్క రంజీత్‌కుమార్, తక్కల్లపల్లి సత్యనారయణరావు, ఇంద్రాసేనారెడ్డి, వాల బాలకిషన్‌రవు పలు గ్రామాలకు చెందిన ఎంపిటిసిలు, సర్పంచులు, కౌన్సిలర్లు ఉన్నారు.

## ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో శనివారం నర్సరీ నుండి 2వ తరగతి వరకు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహించారు. పాఠశాల ఆవరణ అంతా రంగు రంగుల బెలూన్‌లతో అందంగా అలంకరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారుల వివిధ వేషాధారణ అందరిని ఆకట్టుకుంది. ముఖ్యంగా కొంతమంది చిన్నారులు వివిధ రాష్ట్రాలకు చెందిన సాంప్రదాయ దుస్తులు ధరించారు. అదేవిధంగా రైతు, చంద్రాయన్-3, సరస్వతి దేవి, బ్లడ్, డాక్టర్, ఆర్మీ, లక్ష్మీదేవి వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాజీమార్గమే.. రాజామార్గం

# జాతీయ లోక్ అధాలత్‌లో 675 కేసుల పరిష్కారం

**- సీనియర్ సివిల్ జడ్జి**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కోర్టులో శనివారం జిల్లా జాతీయ లోక్ అధాలత్ న్యాయసేవ అధికార సంస్థ అధేశానుసారం సీనియర్ సివిల్ జడ్జ్ పి అలేఖ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జిలు జి స్వాతి, కామిని సమ్మయ్య, గుర్రం శ్రీనివాస్, యత్నతి అరుణ్‌కుమార్, గాయత్రిలు హజరైయ్యారు. క్షణికావేశంలో అనేక సందర్బాలలో మానవ తప్పిదాల వల్ల సంఘటనలు చోటుచేసుకుంటాయని, అవి చిలికి గాలివానగా మారి, పోలీస్ స్టేషన్, న్యాయస్థానాల చుట్టు తిరుగుతూ ఉంటాయన్నారు. హుజురాబాద్ కోర్టు పరిధిలో చిరకాలంగా పేరుకుపోయి ఉన్న 675 కేసులను ఇరు వర్గాల ఇష్టానుసారంగా రాజీ కుదుర్చి కేసులను పరిష్కరించడం జరిగిందని సివిల్ జడ్జి అలేఖ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. న్యాయస్థానాల చుట్టూ తిరుగుతూ కాలయాపన చేసి, మానసికంగా కుంగిపోయే బదులు ఇరువర్గాల వారు రాజీమార్గాన్ని ఎంచుకుని పరిష్కరించుకోవడంలో ఇరువర్గాలు గెలుపొందారని న్యాయమూర్తులు అన్నారు. ఈ జాతీయ లోక్ అధాలత్‌లో హుజురాబాద్ ఎసిపి జీవన్‌రెడ్డి, సిఐలు రమేష్, బార్వాటి రమేష్, బ్యాంకు సిబ్బంది, బిఎస్‌ఎన్‌ఎల్ సిబ్బందిలతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**






**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ గ్రామ చెరువు కట్టపై సుందరీకరణ పనుల్లో అవినీతి, నాణ్యతలోపం చెందిందని సంబంధిత కాంట్రాక్టర్ అధికారులపై చర్యలు తీసుకోవాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మానకొండూర్ చెరువుకట్టను కరీంనగర్ మున్సిపల్ కమీషనర్, అధికారులు కాంగ్రెస్ నేతలతో కలిసి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలనలో చెరువుకట్ట అభివృద్ధి కోసం సుడా నిధుల ద్వారా కోట్లాది రూపాయలు మంజూరు కాగా, చెరువు సుందరీకరణలో అవినీతికి పాల్పడి కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**చందుర్తి, ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో శనివారం ఎన్నికల కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. ప్రజల దీవెనతోనే ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గ్రామంలో డప్పు చప్పుల మధ్య భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, ఎంపిటిసి పులి రేణుక, నాయకులు గొట్టె ప్రభాకర్, దారం చంద్రం, మోతే బాబు, కనకరాజుతోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



# శిశు గృహ నుండి శిశువు దత్తత



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ శిశు గృహ నుండి 4 నెలల శిశువును దత్తతకు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా హైదరాబాద్‌కు చెందిన పిల్లలు లేని దంపతులకు ఈ దత్తత కార్యక్రమం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లలు లేని దంపతులు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా పిల్లలను దత్తత తీసుకోవాలని, ఇది చట్టబద్ధమైన ప్రక్రియ అని అన్నారు. చట్టబద్ధమైన దత్తత ద్వారా భవిష్యత్తులో దత్తత తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, డిసిపిఒ శాంత, ఐసిపిఎస్ సిబ్బంది తిరుపతి, రాజేష్, రాజ్ కుమార్, రమేష్ పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## ఎస్‌యూ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**- ఉపకులపతి సంకసాల మల్లేష్**

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** శాతవాహన విశ్వవిద్యాలయం 2024 నూతన సంవత్సర కాలమాని(క్యాలెండర్)ని శనివారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య సంకసాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయం ఈ సంవత్సరంలో కొన్ని నూతన సంస్కరణలు అకాడమిక్ పరంగా, పరీక్షల విభాగంలో ఆధునిక సంస్కరణలు, గణాంక విభాగంలో ఆధునీకతను చేపట్టామని, భవిష్యత్తులో మరిన్ని సంస్కరణలు చేపడతామని, 2024లో విశ్వవిద్యాలయం న్యాక్ గ్రేడింగ్ సాధించడానికి కృషి చేశామని, మున్ముందు అత్యుత్తమ న్యాక్ గ్రేడింగ్ సాధించడానికి అవసరమైన కృత్యాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. యుజిసి 12(బి) సాధించామని, అదే ధ్యేయంగా న్యాక్ గ్రేడ్‌ను విశ్వవిద్యాలయానికి సాధిస్తామని ఆకాంక్షించారు. ఈ కృషిలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది భాగస్వామ్యం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వరప్రసాద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పి.ప్రసాద్, డైరీ కమిటీ చైర్మన్ డాక్టర్ మొహమ్మద్ జాఫర్, జరీ మరియు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎన్.వి.శ్రీరంగప్రసాద్, ఫైనాన్స్ ఆఫీసర్ ఎం.రవీందర్, సూపరింటెండెంట్ సిహెచ్.హరికిషన్, జి.మారుతి, వివిధ క్యాంపస్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు డాక్టర్ జయంతి, డాక్టర్ హరికాంత్, డాక్టర్ రమాకాంత్, డాక్టర్ శ్రీశైలం పాల్గొన్నారు.

# ఆనందానికి చిరునామా ఆల్ఫోర్స్ ఫ్లేర్ - 2024

**- ముందస్తు నూతన సంవత్సర వేడుకలు**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో శనివారం వేడుకగా సాంప్రదాయబద్ధంగా అల్ఫోర్స్ ఫ్లేర్-2024 పేరుతో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు వినోదం చాలా అవసరమని, తద్వారా విజయాలను సులువుగా నమోదు చేయవచ్చని అన్నారు. 2023లో అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఘన విజయాలను నమోదు చేసి ఆదర్శంగా నిలిచిందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన అభిప్రాయపడ్డారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాల్లో అగ్రగామిగా కొనసాగుతూ విద్యార్థుల శ్రేయస్సుకై కృషి చేస్తూ నూతన అధ్యాయన్ని సృష్టించిందని చెప్పారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలనుగుణంగా కష్టపడి విజయాలను సొంతం చేసుకోవాలని చెప్పారు. ప్రతి సంవత్సరం రెట్టింపు ఉత్సాహంతో విజయాలను నమోదు చేస్తూ ఆదర్శంగా ఉంటున్నదని తెలుపుతూ విజయామే లక్ష్యంగా ముందుకు పయనించి కొనసాగాలని



సూచించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు జానపద నృత్యాలు చాలా ఆకర్షించాయి. విద్యార్థులు చేసినటువంటి నవ్వుతో జీవితం పరిపూర్ణం కార్యక్రమం కడుపారా నవ్వించేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలకు పోలీసు శాఖ అనుమతి తప్పనిసరి

**- సబ్‌ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ బండి రాజేష్**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** న్యూ ఇయర్ వేడుకలకు పోలీస్ శాఖ ముందస్తు అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్ కోరుతున్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆదేశాల మేరకు మండలంలో డిసెంబర్ 31న తేదీన నిర్వహించే ప్రైవేట్ పార్టీలకు, డీజేలకు, ఈవెంట్స్‌తో బాటు జన సమూహాలుగా ఏర్పడి నిర్వహించు ఎటువంటి కార్యక్రమాలకైనా జిల్లా పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా ముందస్తు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని శనివారం రోజున విలేకరుల సమావేశంలో అన్నారు. ఒక వేళ పోలీస్ శాఖ ముందస్తు అనుమతులు లేకుండా ప్రజల శాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించడంతో బాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని ఎస్సై అంటున్నారు. ప్రజలందరు ప్రశాంత వాతావరణంలో డిసెంబర్ 31, నూతన సంవత్సర వేడుకలు నిర్వహించాలని మండల ప్రజలను ఎస్సై రాజేష్ కోరుతున్నారు.

# భగవతిలో ముందస్తు కొత్త సంవత్సర వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** భగవతి పాఠశాలలో 2024 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముందస్తు వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంటూ రూపొందించే భగవతి క్యాలెండర్ 2024 సంవత్సరానికి గాను రూట్స్ అండ్ వింగ్స్ అనే ఒక గొప్ప బహుమతిని విద్యార్థులకు అందించే కాన్సెప్ట్‌తో క్యాలెండర్‌ను రూపొందిస్తూ ఆవిష్కరించారు. అనంతరం భగవతి పాఠశాల సాంప్రదాయాన్ని అనుసరిస్తూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు లక్కీ డిప్‌ను నిర్వహించగా విజేతలుగా నిలిచిన విద్యార్థులు బి.దీక్షిత, జి.అక్షిత్‌రామ్, వి.సాయితేజ, ఉపాధ్యాయులు పి.సంధ్యా రాణి, వి.కళాశతిలు విజేతలుగా నిలవగా వారికి పాఠశాల చైర్మన్ బి.రమణారావు, కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి క్యాలెండర్‌ను బహుకరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా భగవతి పాఠశాల చైర్మన్ బి.రమణారావు మాట్లాడుతూ.. విద్యార్థులు క్యాలెండర్‌తో పోటీ పడుతూ ముందుకు సాగాలని, అందుకే తమ క్యాలెండర్‌లో ప్రత్యేకంగా 3 హెచ్ విధానాన్ని చెప్పే ప్రయత్నం చేశామని,



దాని యొక్క అర్థం హార్ట్, హెడ్, హ్యాండ్ అని, మనసుతో ఆలోచిస్తూ, తలలో ఎన్నో ఆలోచనలను ప్రోత్సహిస్తూ, చేతులతో సృజనాత్మకతను సృష్టించాలని తెలియజేస్తూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిగురుమామిడి పోలీస్ శాఖ ఔదార్యం

# రోడ్డును బాగుచేసిన వైనం

**- ఆరు నెలల కిందట రాసిన వార్త కథనానికి నేడు స్పందన**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** భారీ వర్షాలకు రోడ్డు కొట్టుకుపోయి పెద్ద గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా మారిన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై బండి రాజేష్ ఔదార్యంతో దాదాపు పది ట్రిప్పుల మొరం పోయించి గొయ్యిని పూడ్చి వేయించారు. చిగురుమామిడి మండల కేంద్రం నుండి రేకొండ గ్రామానికి వెళ్ళు మార్గంలో రోడ్డుకు భారీ వర్షాల కారణంతో గత ఆరు నెలల కిందట అతి పెద్ద గొయ్యి పడి ఉండటం చూసిన ఎస్సై తమ సిబ్బంది సహకారంతో శుక్రవారం రోజున మొరం పోయించి బాగు చేయించారు. ఈ దారి గుండ నిత్యం వెళ్ళు రేకొండ గ్రామస్థులు ఎన్నో సార్లు ఈ గొయ్యి మూలంగా ప్రమాదాల బారిన పడ్డామని ప్రభాతవార్తతో అంటున్నారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి తప్పిందని, మొరం పోయించిన పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. గత ఆరు నెలల కిందట "ప్రమాదకరంగా మారిన రేకొండ రోడ్డు" అని రాసిన వార్త కథనానికి నేడు పోలీస్ శాఖ ద్వారా స్పందన రావడంతో చిగురుమామిడి, రేకొండ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## అచీవర్స్ పాఠశాలలో

# ఘనంగా ఆవిష్కార్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత వరోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



జాతీయ స్థాయి ఉత్తమ్ సైన్స్ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సైన్స్ రిసోర్స్ పర్సన్ బి.ఒదెలు కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థుల ఆవిష్కరణలు చాలా ఆలోచనాత్మకంగా ఉన్నాయని కొనియాడారు. ఇందులో భాగంగా విద్యార్థులు గణిత శాస్త్రంలోని చిక్కులను విడదీసే మెలకువలను, కోణాల యొక్క రకాలను, ప్రధాన సంఖ్యలు, వాటి ఉపయోగాలు చంద్రయాన్ మిషన్ మంగళయాన్, సముద్రయాన్ జీవ వైవిధ్యం, పర్యావరణ పరిరక్షణలను ప్రయోగాత్మకంగా వివరించారని మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితతీసేందుకు ఆవిష్కార్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి మాట్లాడుతూ.. నిత్య జీవితంలో పాఠశాల సైన్స్ ఒక బాగమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్‌వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సిహెచ్‌పల్లవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆర్చిడ్‌ట్రీ పాఠశాలలో

# 2024 కాలమానిని ఆవిష్కరణ



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** 2023 సంవత్సరానికి ముగింపు పలుకుతూ 2024 సంవత్సరానికి స్వాగతం ఇస్తూ స్థానిక ఆర్చిడ్‌ట్రీ పాఠశాలలో నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాఠశాలల చైర్మన్



బి.రమణారావు, డైరెక్టర్ బి.వవిజయలక్ష్మి ఈ సంవత్సరం క్యాలండర్‌ను విడుదల చేశారు. అనంతరం రమణరావు క్యాలండర్ యొక్క ప్రత్యేకతను తెలిపారు. విద్యార్థులకు మనం ఇవ్వాల్సిన విషయాలతో కూడిన కాలమానిని తయారు చేశామని అన్నారు. క్యాలండర్‌ను కేవలం సమయానికి మాత్రమే కాకుండా అందులోని అన్ని విషయాలను అర్థం చేసుకుంటూ ఉండాలనే ఉద్దేశంతో ప్రతి పేజీలో కూడా విద్యార్థులు 3 హెచ్‌తో కూడిన విషయాలను పొందుపరిచామన్నారు. కార్యక్రమంలో కొత్త సంవత్సరపు లోచనలతో కూడిన విషయాలను, నృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**ఏసిపి జీవన్‌రెడ్డి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలో యువతి, యువకులు ఉత్సాహ వంతులు 31వ తేది అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతవారణంలో జరుపుకోవాలని హుజురాబాద్ ఏసిపి జీవన్‌రెడ్డి సూచించారు. శనివారం హుజురాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ యువకులు మద్యం తాగి వాహానాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్ లాంటి పనులు చేయకూడదన్నారు. ఈవెంట్స్ లాంటి కార్యక్రమాలు నిర్వహించుకో వాలనుకునే ఉత్సాహం ఉన్నవారు ముందస్తు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలో పర్మిషన్ తీసుకో వాలని ఏసిపి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా చట్టాన్ని అధిగమించి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన సంబంధిత బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని



ఏసిపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్, జమ్మికుంట సిఐలు రమేష్, బార్పాటి రమేష్, పలువురు ఎస్సైలు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి..

కమలాపూర్, ప్రభాత వార్త:



ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల తహశీల్దార్ మాధవి, గ్రామ సర్పంచ్ విజయ తిరుపతి రెడ్డి సూచించారు. కమలాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ యందు శనివారం దరఖాస్తు సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖాస్తులను స్వీకరించుటకు గ్రామ పంచాయతీ నందు ప్రత్యేకంగా 16 కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. దరఖాస్తు ఫారం నింపడంలో ప్రజలకు ఇబ్బందులు ఎదురైనచో అక్కడ ఉన్నటువంటి అధికారుల సహకారం తీసుకుని దరఖాస్తును పూర్తిచేసి కౌంటర్లలో అందించగలరని సూచించారు. ఈ దరఖాస్తులను జనవరి ఆరో తేది వరకు స్వీకరించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ మాధవి, సర్పంచ్ విజయ తిరుపతి రెడ్డి, అధికారులు, గ్రామపాలకవర్గం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీమార్గమే.. రాజామార్గం

**- జాతీయ లోక్ అధాలత్‌లో 675 కేసుల పరిష్కారం.. సీనియర్ సివిల్ జడ్జ్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కోర్టులో శనివారం జిల్లా జాతీయ లోక్ అధాలత్ న్యాయసేవ అధికార సంస్థ ఆదేశానుసారం సీనియర్ సివిల్ జడ్జ్ పి అలేఖ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జిలు జి స్వాతి, కామిని సమ్మయ్య, గుర్రం శ్రీనివాస్, యత్నతి అరుణ్ కుమార్, గాయత్రిలు హజరైయ్యారు.



క్షణికావేశంలో అనేక సందర్భాలలో మానవ తప్పిదాల వల్ల సంఘటనలు చోటుచేసుకుం టాయని, అవి చిలికి గాలివానగా మారి, పోలీస్ స్టేషన్, న్యాయస్థానాల చుట్టు తిరుగుతూ ఉంటాయన్నారు. హుజురాబాద్ కోర్టు పరిధిలో చిరకాలంగా పేరుకుపోయి ఉన్న 675 కేసులను ఇరు వర్గాల ఇష్టానుసారంగా రాజీ కుదుర్చి కేసులను పరిష్కరించడం జరిగిందని సివిల్ జడ్జి అలేఖ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. న్యాయస్థానాల చుట్టూ తిరుగుతూ కాలయాపన చేసి, మానసికంగా కుంగిపోయే బదులు ఇరువర్గాల వారు రాజీమార్గాన్ని ఎంచుకుని పరిష్కరించుకోవడంలో ఇరువర్గాలు గెలుపొందారని న్యాయమూర్తులు అన్నారు. ఈ జాతీయ లోక్ అధాలత్‌లో హుజురాబాద్ ఏసిపి జీవన్‌రెడ్డి, సిఐలు రమేష్, బార్పాటి రమేష్, బ్యాంకు సిబ్బంది, బిఎస్ఎన్ఎల్ సిబ్బందిలతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ప్రసాదాల ధరలు పెంపు

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయ స్వామి వారి లడ్డు ప్రసాదాల ధరలు పెంచుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశాలు జారీ చేసినట్లు కొండగట్టు ఆలయ ఈవో వెంకటేష్ తెలిపారు. కొండగట్టుకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధి నిమిత్తం ఆలయంలో నిర్వహిస్తున్న లడ్డు ప్రసాదాల ధరలను జనవరి 1 నుండి పెంపుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు 100 గ్రాముల లడ్డు ఇప్పటి వరకు ఉన్న ధర రూ. 20 నుండి 25 కి, పులిహోర 200 గ్రాములకు రూ. 15 నుండి 20 కి పెంచడం జరిగిందని వివరించారు. పెరిగిన రేట్ల తోనే జనవరి ఒకటి నుండి లడ్డు, పులిహోర ప్రసాదాల టికెట్ల అమ్మకాలు జరుగుతాయని భక్తులు సహకరించాలని కోరారు.

# ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు విశేష స్పందన

**-మంథని ఆర్డీఓ హనుమనాయక్**

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం నాగేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన అభయ హస్తం ఆరు గ్యారెం టీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్ర మానికి విశేష స్పందన లభించిందని మంథని ఆర్డీఓ హనుమనాయక్ తెలిపారు. గ్రామపం చాయతీ పరిధిలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని వారు పరిశీలించి ప్రజా పాలన కు భారీ



స్పందన లభిస్తుందని, దరఖాస్తుల స్వీకరణకు ఆరు కౌంటర్లు ఏర్పాటు చేయగా దాదాపు 500 లకు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పూర్ణ చందర్, ఎంపీడీఓ ఇనుముల రమేష్, ఎస్ఐ రవి ప్రసాద్, సర్పంచ్ కొండవేణ ఓదెలు, ఎంపీటీసీ తీగల స్వప్న సమ్మయ్య, డిప్యూటీ తహశీల్దార్ రాకేష్, ఎన్‌పిడిసిఎల్ ఏఈ వెంకట్ రెడ్డి, పీఆర్ ఏఈ రవికుమార్, ఏఈఓ నవీన్, ఏఈ వంశీకృష్ణ, ఏపీడీఎస్ రజిత, ఏపిఎం గొట్టె స్వరూపరాణి, డాక్టర్ వేణు, సెక్రెటరి గొర్రె సంతోష్, వార్డు సభ్యులు, వీవోఏ లక్ష్మీ, సునీత, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏఎల్‌పిలో ఐఎన్‌టీయూసి విజయోత్సవ ర్యాలి

రామగిరి-ప్రభాతవార్త



ఐఎన్‌టీయూసి ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు కోట రవిందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఎల్‌పిలో మైన్ లో శనివారం ఐఎన్‌టీయూసి ని ఆర్జీ-3 లో గెలిపించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఎన్‌టీయూసి విజయానికి సహకరించిన ప్రతి ఒక్క కార్మికుడికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో ఇచ్చిన మాటకు కట్టుబడి కార్మికుల హక్కుల కోసం జవాబుదారీ తనంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రెటరి కొమురయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రెటరి శర్వాన్, బ్రాంచ్ సెక్రెటరి సాయి కృష్ణ, సీనియర్ నాయకులు రామారావు, అనిల్, హరికృష్ణ, జుబేర్, రమేష్, మణిదీప్, మహేందర్, సందీప్, రిత్విక్ పాల్గొన్నారు.

## గ్యారంటీల కొరకు అందరూ దరఖాస్తు చేసుకోవాలి

ఓదెల, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా అభయహస్తం 6 గ్యారంటీల అమలు పథకాన్ని ఓదెల మండలం గుంపుల గ్రామంలో శనివారం దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను ప్రతి ఒక్క పేదవాడికి మహాలక్ష్మి, గృహజ్యోతి, గృహలక్ష్మి, రైతు భరోసా, చేయూత ఇచ్చే 4000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలను, ఉచితంగా 500 రూపాయాలకే గ్యాస్ సిలిండర్స్ అందజేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తారని తెలిపారు. అదే విధంగా అప్లికేషన్లు ప్రతిఒక్కరు పెట్టాలని, ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణలో అందరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. ఎంపిడివో జి. సత్తయ్య, సర్పంచ్ తిప్పారపు చిరంజీవి, ఎంపిటిసి తిప్పారపు శారద సంపత్, ఏపిఎం లత మంగేశ్వరి పాల్గొన్నారు.



## ఓదెలలో పౌర హక్కుల దినోత్సవం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహశీల్దార్ అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్‌సి, ఎస్‌టిల కులాలపై ఆనాధిగా వస్తున్న అంటరానితనాన్ని రూపుమాపడానికి దళితులకు ఉన్న హక్కులు తెలియజేయడానికి అందరూ సోదరభావంతో మెలగాలని, దళితులపై జరుగుతున్న అత్యాచారాలను, మోసాలను అరికట్టడానికి ఉద్దేశించిన కార్యక్రమమే పౌర హక్కుల దినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, పోలీస్ కానిస్టేబుల్ శంకర్, తాళ్ళపల్లి సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యతలేని నిర్మాణాలు.. మట్టి పాలైన ప్రజాధనం

- నెల రోజులకే కూలిన మురికి కాలువలు
- ప్రజా ధనం దుర్వినియోగం కారకులపై చర్యలు తీసుకోవాలి: తోట ధర్మేందర్

ముస్తాబాద్, ప్రభాతవార్త.





నాణ్యత ప్రమాణాలు పాటించకుండా చేపట్టిన మురుగు కాలువల పనులు నెల రోజుల వ్యవధిలోనే కూలిపోవడం జరుగుతుందని, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన కాంట్రాక్టర్‌పై తగు చర్యలు చేపట్టి, పనులు తిరిగి మళ్లీ చేపట్టాలని గల్ఫ్ జెఎసి స్టేట్ జనరల్ సెక్రటరీ తోట ధర్మేందర్ శనివారం డిమాండ్ చేశారు. మండలంలోని పోతుగల్ డబుల్ బెడ్ రూం కాలనీ, ఎస్సీ కాలనీలో గత నెల రోజుల క్రితం నూతనం నిర్మించిన డ్రైనేజీ, నాణ్యతలో లోపం ఉండటంతో ఒక పక్క కూలిపోతుందని స్థానికులు వెల్లడించారు. ప్రజా ధనం లక్షలు వెచ్చించి నిర్మించిన పనులను అధికారులు పర్యవేక్షించకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా నిర్మించారని ఆరోపించారు. ఈ పనులు జరుగుతున్నప్పుడు నాణ్యత లేకుండా పనులు జరుపుతున్నారని అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని ఆరోపించారు. దీంతో నూతనంగా నిర్మించిన పనులు కొద్ది రోజుల వ్యవధిలోనే కూలిపోవడం జరుగుతున్నాయని పేర్కొన్నారు. సంబంధిత కాంట్రాక్టర్‌పై అధికారులు చర్యలు తీసుకొని పనులు పునః ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# నూతన సంవత్సర వేడుకల్లో శృతి మించితే చర్యలు తప్పవు

**- గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

నూతన సంవత్సర వేడుకల్లో శృతి మించితే చర్యలు తప్పవని గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు హెచ్చరించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 అర్ధరాత్రి ప్రజలు ఆనందోత్సాహాలతో, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఉండటం మనం గమనిస్తున్నామని, ఈ క్రమంలో తీపి జ్ఞాపికగా ఉండాల్సిన నూతన సంవత్సర వేడుకలు శృతి మించితే చేదు జ్ఞాపకంగా జీవితాంతం మిగిలిపోయిన సందర్భాలు కోకొల్లలని తెలిపారు. అందుకే ఈ నూతన సంవత్సర వేడుకలను శృతి మించకుండా పోలీసుల సూచనలు తప్పకుండా పాటించాలని కోరారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు తమ కుటుంబ సభ్యుల సమక్షంలో ఇంటి వద్దనే ఆనందంగా జరుపుకోవాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఇంట్లో తమతో వేడుకలు జరుపుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. యువకులు తమ తల్లిదండ్రులతో, మిత్రులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటామని, బయటకు వెళ్లి మిత్రుల గదుల్లో మద్యం సేవించి, అర్ధరాత్రి దాటిన తరువాత మోటార్ సైకిళ్లను మితిమీరిన వేగంతో నడిపి ప్రమాదాల బారీన పడిన సంఘటనలు గతంలో మనకు తెలుసునని, తమ కొడుకు ఇంటికి వస్తాడని ఎదురు చూసే తల్లిదండ్రులకు కడుపు శోకం మిగిలే అవకాశం ఉందని, కావునా యువకులు ఎవరూ కూడా అర్ధరాత్రి దాటిన తరూత మద్యం సేవించి వాహనాలు నడిపే ప్రయత్నం చేయవద్దని అన్నారు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేందుకు ఎక్కడా కూడా ఎటువంటి ప్రత్యేక కార్యక్రమాలకు అనుమతి లేదని, శబ్ద కాలుష్యానికి కారణమయ్యే డిజెలను మొదలైన వాటిని వినియోగించరాదని, టపాసులు పేలుస్తూ ఇతరులకు అసౌకర్యం, ఇబ్బంది కలిగించరాదని అన్నారు. వేడుకల్లో శృతి మీరి ప్రవర్తించే వారిపై కొరడ ఝుళిపించడానికి 31వ తేదీ రాత్రి 9గంటల నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘనలకు తావు లేకుండా, ప్రశాంత వాతావరణంలో చేసుకోవాలని, ఒక చక్కటి సాంప్రదాయానికి నాంది పలకాలని కోరారు.

# ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

**- గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని, డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గోదావరిఖని టూటౌన్ పరిధిలో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ ముమ్మరంగా నిర్వహించడం జరుగుతుందని, ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు తమ ఇండ్ల వద్దే ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ తెలిపారు. డిసెంబర్ 31 నాడు రాత్రి తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి భద్రత, ప్రమాద నష్ట నివారణ దృష్ట్యా పోలీసు వారు చేయు సూచనలను ఒక ప్రకటనలో వెల్లడించారు. మైనర్, యువకులకు బైక్‌లు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరుగవచ్చునని, తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వరాదని, పట్టుబడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. అధిక వేగంతో వాహనాలు నడపటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కావునా అధిక వేగంతో వాహనాలు నడుపరాదని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తుల మీద డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అధిక శబ్దాలను చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడుపరాదని, అది మీ ప్రాణాలకే ప్రమాదమని అన్నారు. గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదని అన్నారు. రోడ్లపై టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరినీ ఇబ్బంది పెట్టకూడదని అన్నారు. డిజేలు నిషేధించడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా డిజెలు వాడినట్లయితే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాత్రి సమయాల్లో త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్‌లను తీసి వేసి వాహనాలు నడుపుతూ శబ్ధ కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామని అన్నారు. బహిరంగ ప్రదేశంలో మద్య పానం నిషేధించబడిందని, బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని తెలిపారు. పోలీసు శాఖ తీసుకునే ముందస్తు రక్షణ చర్యలకు ప్రజలు సంపూర్ణమైన సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రతీ ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ తెలిపారు.

# చాకుంటలో పౌరహక్కుల దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని చాకుంట గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని అంబేద్కర్ భవనంలో రెవెన్యూ శాఖ అద్వర్యంలో నిర్వహించారు. ఎంపిపి చిలుక రవీందర్ ముఖ్య అథితిగా హాజరై మాట్లాడారు. పౌరహక్కులు అనేది చట్టాల ద్వారా స్థాపించబడిన హక్కుల సముదాయామని అన్నారు. వ్యక్తుల స్వేచ్చను ఈ హక్కులు కాపాడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెద్ది శంకర్, ఎంపిటిసి గోపు మంగ నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ భూపాల్ రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ త్రిపల్ సింగ్, ఎఎస్సై రాజయ్య, పంచాయితి కార్యదర్శి భావని, పలువురు సిబ్బంది, అంబేద్కర్ సంఘం నాయకులు కుడిదల రాజేశ్, జంగం రాజ్‌కుమార్, కొండయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

# పదవీ విరమణ సన్మాన కార్యక్రమం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 పర్చేజ్ విభాగంలో డిజిఎంగా విధులు నిర్వహించి, పదవీ విరమణ పొందుతున్న చంద్రరాజు సూరను స్థానిక జిఎం కార్యాలయం ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. చంద్ర రాజు సూర ఆర్జీ 2 ఏరియా పర్చేజ్ విభాగంలో పని చేసి అందరి మన్ననలను పొంది 32 సంవత్సరాలు సింగరేణి సంస్థకు సేవలు అందించి పదవీ విరమణ పొందడం గొప్ప విషయమని జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ అన్నారు. వారి పదవీ విరమణ అనంతరం వారి యొక్క శేష జీవితం అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, సర్వే అధికారి దేశాయ్ నాయక్, డిజిఎం పర్చేజ్ హరి నారాయణ, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేకర్, డివైపిఎం వేణుగోపాల్, డిప్యూటీ మెనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, విభాగాల ముఖ్య అధికారులు, జిఎం ఆఫీస్ సిబ్బంది తదితరులున్నారు.

# సింగరేణి సెక్యూరిటీ సిబ్బందికి ఓడి ఇచ్చి న్యాయం చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి సెక్యూరిటీ సిబ్బందికి ఓడి ఇచ్చి న్యాయం చేయాలని ఎస్‌అండ్‌పిసి సెక్యూరిటీ సిబ్బంది ఒక ప్రకటనలో యాజమాన్యంను కోరింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సెక్యూరిటీ సిబ్బందిని ఎన్నికల బందోబస్తు కోసం నవంబర్ 27, 2023 నుంచి డిసెంబర్ 01, 2023 వరకు పంపడం జరిగిందని, కంపెనీ ముందుగా ఓడి అని చెప్తేనే ఎన్నికల డ్యూటీకి వెళ్లడం జరిగిందని, కానీ సెక్యూరిటీ సిబ్బందికి ఓడికి బదులు స్పెషల్ లీవ్ కింద ఇచ్చారని తెలిపారు. దీంతో సెక్యూరిటీ సిబ్బందికి 5 మస్టర్ల నష్టం జరిగిందని, టిఎ, డిఎలు నష్టపోవడంతోపాటు సంవత్సరం మస్టర్లు, లీవు లెక్కింపు, మూడు నెలల బోనస్, లాభాలలో బోనస్ కూడా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపుగా 10వేల రూపాయల వరకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం దీనిపై స్పందించి సెక్యూరిటీ సిబ్బందికి ఓడి ఇచ్చి న్యాయం చేయాలని అంటూ అన్ని యూనియన్‌లు స్పందించినప్పటికీ ఎలాంటి న్యాయం తమకు జరగలేదని, ఇప్పుడు గెలిచిన యూనియన్ అయిన తమ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ నాయకుల పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు అనుము చిన్న రామస్వామి తండ్రి అనుము పోశాలు మృతి చెందగా, భౌతిక కాయాన్ని శనివారం మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, చొప్పరి సదానందం, కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, గ్రామ సర్పంచ్ తూటి రజిత రఫీ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్యాని శివ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, సీనియర్ నాయకులు అనుము పెద్ద రామస్వామి, అలగం సంపత్, తాటిపాముల శంకర్, కోల విజయ్, చల్ల సదయ్య, తమ్మిశెట్టి నవీన్, తడవేన శంకర్ తదితరులున్నారు.

# విధి వంచితులు..!

**-ఇల్లు లేక టెంట్ కింద తలదాచుకున్న తల్లి,పిల్లలు**

**-రోడ్డు ప్రమాదంలో ఇంటి పెద్ద మృతి**

**-రోడ్డున పడ్డ బాధిత కుటుంబం**

**-ఆ కుటుంబాన్ని ఆదుకోవాలంటున్న స్థానికులు**

కోనరావుపేట,ప్రభాతవార్త:

ఆ కుటుంబాన్ని విధి వంచించింది. కొద్ది రోజుల క్రితం గుడిసేలో నివాసం ఉంటున్న ఆ కుటుంబం గ్యాస్ సిలిండర్ పేలడంతో, గూడును కొల్పోయింది. రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్దను సైతం కొల్పోవడంతో ఆ కుటుంబం కాస్త రోడ్డున పడింది. తినడానికి తిండి, లేక కట్టుకోవడానికి బట్టలు సైతం సరిగ్గా లేని ఆ కుటుంబం. ఎముకలు కొరికే చలిలో ఓ టెంట్ కింద తల్లి, కూతురు, కొడుకులు వణుకుతూ జీవనం సాగిస్తున్నారు. హృదయ విధాకరమైనా ఈ సంఘటన కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో చోటు చేసు కుంది. గ్రామానికి చెందిన పిట్టల రమేష్ అనే వ్యక్తి కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించు కునేవాడు. ఈ మధ్యకాలం సిలిండర్‌పేలి గుడిసే పూర్తిగా దగ్ధమైంది. భార్య రేణుక, కూతురు శరణ్య, కొడుకు శరత్‌లతో చిన్నపాటి పరదలు కట్టుకోని పోషించుకుం టున్నాడు. విధి రమేష్‌ను రోడ్డు ప్రమాదం రూపంలో గురువారం మృత్యు ఒడిలోకి తీసుకుంది. దీంతో ఇద్దరు చిన్నపిల్లలతో రమేష్ భార్య స్థానికులు ఏర్పాటు చేసిన టెంట్ కింద తలదాచుకుంటున్నారు. తినడానికి నిత్యవసర వస్తువులు సైతం ఏమి లేకపోవడంతో, ఆ చిన్నారులు ఆటుగా వెళ్లుతున్న వారి వైపు ధీనంగా చూడడం పలువురు కలిచి



వేసింది. ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఇండ్లలో నివాసం ఉండే వారే చలిని తట్టుకుంటలేని పరిస్థితి కాగా, టెంట్ కింద ఆ తల్లి పిల్లలు ఎలా ఉంటున్నారో ఊహించుకోవడానికే భయం వేస్తుంది. కాగా ఆ బాధిత కుటుంబాన్ని దాతలు,స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి అదుకో వాలని స్థానికులు కోరుతున్నారు. అయితే విషయం తెలుసుకున్న ముదిరాజ్ మండల అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది కీసరి శ్రీనివాస్ ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యంను అంద`జేశారు. మిగితా దాతలు కూడా ముందుకు వచ్చి తమను అదుకోవాలని బాధిత కుటుంబం కోరారు.

## ఆరు గ్యారంటీలను రాష్ట్ర ప్రభుత్వం పక్క అమలు చేస్తుంది

**- అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి**

**- డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**



చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ ఎన్నికలలో ఇచ్చిన హామీలు పక్కా అమలు చేస్తుందని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. ఆరు గ్యారంటీలను ప్రణాళిక బద్దంగా అర్హులైన అందరికి అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని నాల్గవ వార్డులో నిర్వహిస్తున్న ప్రజా పాలనను ఆయన సందర్శించి లబ్దిదారులతో మాట్లాడారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఉబిలో నెట్టివేసిందని ఈ ప్రభుత్వం ప్రజల మీద బారం పడకుండా అర్హులైన వారికి ఆరు గ్యారంటీలను పక్కా అమలు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ప్రజా అభివృద్దిని సంక్షేమాన్ని వట్టించుకోలేదని ఆరోపించారు. కాళేశ్వరం, మెడిగడ్డ ప్రాజేక్టులను ఇష్టా రీతిలో నాణ్యత లేకుండా నిర్మించారని లక్షల కోట్లు వృదా చేశారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేపట్టి ప్రజలకు చేరువైతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి సామాన్య జీవితం గడుపుతూ ప్రజలకు అందు బాటులో ఉండడం హర్షనియమని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రగతిభవన్‌కు వెళ్లాలంటే ఇనుపకంచెలు అడ్డు ఉండేవని అందులోకి మంత్రులు వెళ్లాలంటేనే భయపడే వారని అన్నారు. కాని నేడు రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే అది సామాన్యుల ప్రజాభవన్‌గా మార్పు చెందిందని నిత్యం ఎందరో వచ్చి తమ గోడును వెళ్లబోసుకుంటున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తులు అందజేసి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పొందాలని సూచించారు. తమ పార్టీ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటారని ఏమైనా సందేహాలు ఉంటే వారిని అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో భగవద్గీత పుస్తకాల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో రేపాల మునిందర్ ఆద్వర్యంలో భగవద్గీత పుస్తకాలను పంపిణి చేశారు. హిందువులు పవిత్రంగా బావించే భగవద్గీత పుస్తకాలను కొల్లూరి ఆనందం, పెద్ది లక్ష్మీకాంతం, కటుకం మల్లికార్జున్, రెపాల అంజయ్య, చిదుర సతీష్, చిదుర సాయిమణిదీప్ చేతులమీదుగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ బృంద నాయకులకు, సభ్యులకు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భగవద్గీత పుస్తకాలను అందరికి అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంతోనే పుస్తకాలను పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 500 మంది హిందువులకు రేపాల మునిందర్ భగవద్గీత పుస్తకాలను తన స్వంత ఖర్చులతో అందజేసినట్లు తెలిపారు. ప్రతి హిందువు ఇంట్లో భగవద్గీత పుస్తకం ఉండాలని అన్నారు.



## అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు

**- అర్ధరాత్రి వరకు వాహానాల తనిఖీ**

**- ఎస్సై ఉపేంద్రచారి**

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మండలంలో డిసెంబర్ 31 సందర్బంగా అవాంచనీయ సంఘటనలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఉపేంద్రచారి హెచ్చరించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం అర్ధరాత్రి వరకు వాహానాల తనికిని నిర్వహి స్తామని అన్నారు. మండలంలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి, డ్రంక్ అండ్ డ్రైవ్ తనికీలు చేస్తామని డ్రంక్‌అండ్ డ్రైవ్ దొరికిన వాహానాలను సీజ్ చేస్తామని అన్నారు. మైనర్‌లకువాహానాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరుగుతు న్నాయని మైనర్ పిల్లలకు వాహానాలు ఇవ్వరాదని అవి పట్టుబడితే మైనర్‌లకు వాహానాలు ఇచ్చినవారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని అన్నారు. యువత త్రిపుల్ రైడింగ్ గాని, ర్యాష్ డ్రైవింగ్‌గాని చేసిన చర్యలు తప్పవని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటమన్నారు. డిజేలు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేసి సీజ్ చేస్తామని తెలిపారు. నూతన అంగ్లమాన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని పోలీస్‌శాఖకు సహకరించాలని కోరారు.

# చొప్పదండి వార్త

## విజేతలకు నగదు బహుకరణ

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన నలుమాచు లింగయ్య స్మారకార్థం ఆయన మనుమడు ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గణిత ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించి, విజేతలకు నగదును పుస్తకాలను బహుకరించారు. ఈ మేరకు బి. మయూరికి 1000 రూపాయల నగదు, సౌమ్యకు 600 రూపాయల నగదు, అక్షయకు 500 రూపాయల నగదు, సమీర్, శ్రావణ్‌కు 500 రూపాయల నగదు, నరేంద్రకుమార్‌కు 500 రూపాయల నగదు, అంకితకు 500 రూపాయల నగదుఅందజేశారు. 9వ తరగతి విద్యార్థి 2023-24 సంవత్సరంలో ఒక రోజు గైర్హాజరు కాకుండా పాఠశాలకు వచ్చినందుకు మనిషాకు గణిత సూత్రల పుస్తకాన్ని అందించారు. ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనియమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గంగాధర నర్సయ్య, శ్రీనివాస్, వెంకట్‌రాంరెడ్డి, గంగేశం, ప్రమీలదేవి తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థుల కోసం ఎమ్మార్సీలో ఆధార్ సెంటర్

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో విద్యార్థుల కోసం ఆధార్ సెంటర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ తెలిపారు. ఈ మేరకు మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రభుత్వ ఆమోదిత ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చని సూచించారు. 1వ తరగతి నుండి 12వ తరగతి లేదా 5 సంవత్సరాల పైబడిన విద్యార్థుల నుండి 17 సంవత్సరాల లోపు గల విద్యార్థులకు ఆధార్‌ను పూర్తి ఉచితంగా అప్‌డెట్ చేస్తామని తెలిపారు. అవసరం ఉన్న విద్యార్థులు ఎమ్మార్సీని సందర్శించి ఆధార్‌లో మార్పులు చేసుకోవాలని తెలిపారు. ఈ ఆధార్ కేంద్రం కేవలం పనిదినాలలో మాత్రమే పనిచేస్తుందని అన్నారు.

## అక్షయ పాఠశాలలో ముందస్తు నూతన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు తరగతుల వారిగా కేక్‌లను కట్ చేసి స్వీట్లను పంపిణి చేసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు, ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతిలు కేకులు కట్ చేయగా విద్యార్థులందరూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ వారి ఆశయాలను ఉపాధ్యాయులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గోన్నారు.



# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

– ప్రజల వద్దకే ప్రజా పాలన

– ప్రజా పాలన కేంద్రాన్ని సందర్శించిన సిరిసిల్ల ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను 90 రోజుల్లో అందించాలనే బాధ్యతతోనే ప్రజా పాలనతో నిరుపేదల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండలంలోని గూడెం, తెర్లమద్ది గ్రామాల్లో శనివారం ప్రజా పాలన కార్యక్రమాన్ని కేకే మహేందర్ రెడ్డి సందర్శించారు. దరఖాస్తులు చేసుకుంటున్న స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్ గణేష్‌ను కోరారు. శాంతియుత వాతావరణంలో అధికారులకు సహకరిస్తూ దరఖారు చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళ, రైతు వర్గాలకు చేయూతనిచ్చేందుకు తమ ప్రభుత్వం ప్రజా పాలన చేపడుతుందని తెలిపారు. కేవలం



దోచుకోవడం, దాచుకోవడం కోసమే కాలాన్ని కెసిఆర్ ప్రభుత్వం వృథా చేసిందని వెల్లడించారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, సర ్పంచ్ చిట్నేని సరిత శ్రీనివాస రావు, ఉప సర్పంచ్ షాడ శ్రీనివాస్, ఎంపిటిసి బొప్ప శ్రీధర్, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్, నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, ఎల్లాగౌడ్, కర్ణాకర్, అంజన్ రావు, రాకేష్ తదితరులున్నారు.

## ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు

– కృషి పట్టుదల ఉంటే లక్ష్యాన్ని అవలీలగా చేరొచ్చు

– ఎస్ఐ శేఖర్ రెడ్డి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

పట్టుదల కృషి ఉంటే ఉంచుకున్న లక్ష్యాన్ని అవలీలగా చేరుకోవచ్చని ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలను కరస్పాండెంట్ నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఐ పాల్గొని 2023 సంవత్సరానికి వీడ్కోలు తెలుపుతూ, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన ఆలోచలన్ని కొత్తగా ఉండాలని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పినవి శ్రద్ధగా వినిగి, మంచి



మార్కులు సాధిస్తూ బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ నరేష్, ఉపాధ్యాయులు మంజూల, పద్మ, బాను, మల్లారపు సంతోష్ రెడ్డి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. పాఠశాలలో శనివారం పాఠశాల కరస్పాండెంట్ చిన్నమనేని రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో కేక్ కోసి వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా ప్రతి తరగతిలో విద్యార్థులచే కేక్ కోయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మమత, ఉపాధ్యాయులు తిరుపతి, శిరీష, సోని, మానస, నిత్య, శోభ, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ కుటుంబానికి 150 కేజీల సన్న బియ్యం వితరణ

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన ఈరవేని శ్రీనివాస్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ ఈ మధ్య కాలంలో మృతి చెందాడు. శనివారం మృతుని కుటుంబ సభ్యులను బిజెపి నాయకులు పరామర్శించి, సహాయంగా 150 కిలోల సన్న బియ్యం శనివారం అందజేశారు. పేదకుటుంబానికి చెందిన మృతుడు శ్రీనివాస్‌కు ఇద్దరు అమ్మాయిలు, భార్య ఉన్నారని, రోజంతా కూలీ చేకుంటే తప్ప నాలుగు మెతుకులు నోట్లకు పోయేది లేదని, పెద్ద దిక్కును కొల్పోయిన కుటుంబానికి సహాయంగా నిలిచేందుకు బియ్యం అందించినట్లు, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

## హరిపురంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం హరిపురం, మైదంబండ గ్రామాల్లో శనివారం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మంథని ఆర్డీఓ హనుమ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తుల చేసుకునే సమయంలో ఫారం ఫిల్ చేసిన విధానంపై ఆయన ప్రజలకు సూచనలు చేశారు. ప్రజలందరికీ దరఖాస్తు ఫారంలు సకాలంలో అందించాలని, దరఖాస్తుల ఫారాల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారులు ప్రవీణ్ రెడ్డి, జి.శ్రీనివాస్, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, తహశీల్దార్ రాజేశ్వరీ, ఎంపిఓ వేణు మాధవ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ జి.ప్రణవ్, సర్పంచ్‌లు వేల్పూరి సంపత్ రావు, నెత్తెట్ల మహేందర్, సిసి తిరుపతి, కార్యదర్శులు ప్రవళిక, జీవన్ ప్రసాద్, సంతోష్, ప్రేమలత, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులున్నారు.




## వేములవాడ పట్టణాభివృద్ధికి కట్టుబడి ఉన్నా

– మున్సిపల్ సాధారణ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో శనివారం జరిగిన సాధారణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు మున్సిపల్ ఛైర్ పర్సన్ మాధవి, కౌన్సెలర్లు పూల మొక్క అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎజెండాలో పొందుపరిచిన అంశాలను సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు పథకాలను పక్కాగా అమలు చేస్తామని అన్నారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేసేందుకు శాయశక్తుల కృషి చేస్తామని అన్నారు. కౌన్సెల్ సభ్యుల మద్దతుతో ఎజెండా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమిషనర్ మహేష్, డిఇ తిరుపతి, ఎఈ నర్సింహ స్వామి, మున్సిపల్ కౌన్సెల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖాధికారికి కౌన్సెలర్ ఫిర్యాదు

వేములవాడ, ప్రభాతవార్త.



రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యా శాఖాధికారికి వేములవాడ 21వ వార్డు కౌన్సెలర్ నరాల శేకర్ వేములవాడలో గల హంసిని పాఠశాలపై శనివారం ఫిర్యాదు చేశారు. తన కూతురు నరాల శంభావి హంసిని స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్నదని, తన కూతురు స్కూల్ యూనిఫారం వేసుకొని స్కూల్‌కు వెళ్లిందని, అక్కడ ఉన్న టీచర్ ఈ రోజు శనివారం వైట్ యూనిఫారం వేసుకోలేదని తన కూతురు క్లాస్‌లోకి వెళ్లకుండా బయట దాదాపు నాలుగు గంటల పాటు కింద కూర్చొ పెట్టారని, బాత్ రూం వెలుతానన్న వెళ్లనివ్వలేదని, దీంతో తన కూతురు కాళ్లు నొస్తున్నాయంటూ ఎడ్చుకుంటూ ఇంటికి వచ్చిందని, ఇది తెలుసుకున్న నా నాన్న నరాల దేవయ్య స్కూల్ వెళ్లి అడుగగా, అక్కడ ఉన్న టీచర్ కరస్పాండెంట్ అలాగే పనిష్మెంట్ ఇవ్వాలని చెప్పారని, దీంతో ఆ విధంగా పనీష్ చేశారని తెలిపారని, ఈ విషయంలో స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఈ ఫిర్యాదు ద్వారా ఆయన జిల్లా విద్యాశాఖాధికారిని కోరారు.

## సదరం స్లాట్ బుకింగ్ చేసుకోండి

– ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్

ముత్తారం, ప్రభాతవార్త.

దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్ష కోసం జనవరి 2న మంగళవారం ఉదయం 11.35 గంటలకు మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని ముత్తారం ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కలిక సదరం సర్టిఫికేట్ ఉన్న వారు రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని, శారీరక వైకల్యం ఉన్న వారు జనవరి 4, 25వ తేదీలలో నిర్వహించే క్యాంప్ స్లాట్ కోసం, దృష్టి లోపం ఉన్న వారు జనవరి 11 నాటి స్లాట్ కోసం, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు జనవరి 18వ తేదీ స్లాట్ కోసం, వినికిడి లోపం గల వారు జనవరి 25 నాటిస్లాన్ నమోదు కోసం, జనవరి 2న ఉదయం 11.35 గంటల నుంచి మీసేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంప్‌లకు వచ్చే సమయంలో దరఖాస్తు దారు దివ్యాంగ రశీదుతోపాటు వికలాంగత్వ పరీక్ష కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్టు సైజ్ ఫొటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్టులను తీసుకొని రావాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తుంది

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి**

**- కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు**

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో సుమారు 150 మంది చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 150 మంది కార్యకర్తలు పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని, దానికి అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఆరు గ్యారెంటీ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, ఎన్నో స్కాములు, కమిషన్లకు కక్కుర్తి పడి ధనార్జనే ధ్యేయంగా ఆ పార్టీ ముందుకు సాగిందని విమర్శించారు. ప్రజా ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతోపాటు రానున్న కాలంలో బడుగు, బలహీన వర్గాల పేద ప్రజలకు మరిన్ని పథకాలు అమలు పరుస్తుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో జడ్పీటిసి మంజూల లింగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, చిన్న లింగాపూర్ ఎంపిటిసి రాము, రాష్ట్ర నాయకులు వైద్య శివ ప్రసాద్, కాంగ్రెస్ మహిళ మండల అధ్యక్షురాలు హారిక రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, చుక్క శేఖర్, సత్తు శ్రీనివాస్ రెడ్డి, ఎగుర్ల ప్రశాంత్, బాలు, నరసింగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# సాదా సీదాగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి

**- ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు**

*ముత్తారం, ప్రభాతవార్త.*



పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ... కొత్త సంవత్సరానికి స్వాగతం తెలుపుతూ ముత్తారం మండలంలో సాదా సీదాగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు సూచించారు. నూతన సంవత్సర వేడుకల్లో శృతి మించితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 అర్ధరాత్రి ప్రజలు ఆనందోత్సాహాలతో, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పాత సంవత్సరానికి వీడ్కోలు తెలుపుతూ వేడుకలను జరుపుకుంటారని, ఈ క్రమంలో తీపి జ్ఞాపికగా ఉండాల్సిన నూతన సంవత్సర వేడుకలు శృతి మించితే చేదు జ్ఞాపకంగా జీవితాంతం మిగిలిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. అందుకే ఈ నూతన సంవత్సర వేడుకలను శృతి మించకుండా పోలీసుల సూచనలు తప్పకుండా పాటిస్తూ జరుపుకోవాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు తమ కుటుంబ సభ్యుల సమక్షంలో ఇంటి వద్దనే ఆనందంగా జరుపుకోవాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఇంట్లో తమతో వేడుకలు జరుపుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. యువకులు తమ తల్లిదండ్రులతో, మిత్రులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటామని, బయటకు వెళ్లి మిత్రుల గదుల్లో మద్యం సేవించి, అర్ధరాత్రి దాటిన తరువాత మోటార్ సైకిళ్లను మితిమీరిన వేగంతో నడిపి ప్రమాదాల బారిన పడిన సంఘటనలు గతంలో ఎన్నో జరిగాయని, తమ కొడుకు ఇంటికి వస్తాడని ఎదురు చూసే తల్లిదండ్రులకు కడుపు శోకం మిగిలే అవకాశం ఉందని హెచ్చరించారు. యువకులు ఎవరూ కూడా అర్ధరాత్రి దాటిన తరువాత మద్యం సేవించి వాహనాలు నడిపే ప్రయత్నం చేయవద్దని సూచించారు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేందుకు ఎక్కడా కూడా ఎటువంటి ప్రత్యేక కార్యక్రమాలకు అనుమతి లేదని, శబ్ద కాలుష్యానికి కారణమయ్యే డిజెలను మొదలైన వాటిని వినియోగించరాదని, టపాసులు పేలుస్తూ ఇతరులకు అసౌకర్యం, ఇబ్బంది కలిగించరాదని అన్నారు. వేడుకల్లో శృతి మీరి ప్రవర్తించే వారిపై కొరడ ఝుళిపించడానికి నేడు రాత్రి 9గంటల నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘనలకు తావు లేకుండా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

# ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటిసి మంజూల

**- ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ**

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*



తంగళ్ళపల్లి మండలంలోని గండి లచ్చపేట, దేశాయిపల్లె, ఇందిరమ్మ కాలనీ, గోపాల రావుపల్లి గ్రామాలలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో జడ్పీటిసి పుర్మాని మంజూల పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ఖచ్చితంగా ఆరు గ్యారెంటీలను అమలు పరుస్తుందని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమానికి ప్రజలందరూ హాజరై ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నీరటి లక్ష్మి, బైరి శ్రీవాణి, బాలమల్లు, కూతురి పద్మ, వైస్ ఎంపిపి జంగిటి అంజయ్య, తహశీల్దార్ నాగలక్ష్మి, ఎంపిడిఓ లచ్చాలు, ఎంపిటిసి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, మహిళ మండల అధ్యక్షురాలు హారిక రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, నాయకులు శ్రీకాంత్, చోటు, మిరల శ్రీనివాస్ యాదవ్ తదితరులున్నారు.

# ప్రజా పాలన కార్యక్రమంతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు

**- జడ్పీటిసి నాగం కుమార్**

*చందుర్తి, ప్రభాతవార్త.*




ప్రజా పాలన కార్యక్రమంతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని చందుర్తి జడ్పీటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించాలటనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. చందుర్తి మండలం జోగాపూర్, రాంరావుపల్లి, కట్టలింగంపేట గ్రామాల్లో శనివారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రజల వద్దకు వెళ్లి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజా పాలన సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, అనివార్య కారణాల వలన దరఖాస్తులు ఇవ్వలేని వారు ఈ నెల 6లోగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేయవచ్చని తెలిపారు. 95శాతం ప్రజలకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు మిగిలి ఉంటే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రవీందర్, ఎంపిఓ ప్రదీప్, సర్పంచ్‌లు మాక్యల పర్శ రాములు, కమలాకర్ రావు, ఏనుగుల జమున శ్రీనివాస్, ఎంపిటిసి మ్యాకల గణేష్, సింగల్ విండో మాజీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

## బాల కార్మికులపై అవగాహన సదస్సు

*ముత్తారం, ప్రభాతవార్త.*



ముత్తారం మండలం పోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం డబ్ల్యూడబ్ల్యూఎఫ్ బిసిఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వారి సౌజన్యంతో కేశవాపూర్ రైతు ఉత్పత్తి దారుల సంస్థ క్షేత్ర పరిశీలకులు విద్యార్థినీ, విద్యార్థులకు బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకోవాల్సిన వయస్సులో పనులకు వెళ్లకుండా చదువుకోవాలని సూచించారు. చక్కగా చదువుకొని బావి భారత పౌరులుగా ఎదగాలని వారు సూచించారు. కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బిసిఐ క్షేత్ర పరిశీలకులు యుగేంధర్, రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మి రాజం, సహాయ ప్రధానోపాధ్యాయుడు రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రమాదేవి, హేమలత, పద్మ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి మాజీ అధ్యక్షుడు వై.గట్టయ్యని సన్మానించిన నాయకులు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఇటీవల జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం రాత్రి గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో యూనియన్ మాజీ అధ్యక్షులు వై.గట్టయ్యను ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా గట్టయ్య మాట్లాడుతూ ఎర్ర జెండా ఎఐటియుసితోనే కార్మిక హక్కులు సాధ్యమని, సంస్థను, కార్మిక సంక్షేమం కోసం, యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కవ్వంపల్లి స్వామి, ఆరెపల్లి పోషం, గౌతం గోవర్ధన్, సంకె అశోక్, గండి ప్రసాద్, ఆకునూరి శంకరయ్య, సోహెల్, దొంత సాయన్న, బోయిని స్వామి, మానాల శ్రీనివాస్, పర్లపల్లి రామస్వామి, నాగేంద్ర కుమార్, గుర్రం ప్రభుదాస్, సంపత్, తాని రాజబాబు, బండి మల్లేష్, బలుసు రవి, రెడ్డి వెంకటస్వామి తదితరులున్నారు.

# ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామిని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది

### ప్రజాపాలనను విజయవంతం చేయటానికి అధికారులు కృషిచేయాలి

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు




మంథని - ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాం గ్రెస్ పార్టీ ప్రజలకు మ్యానిఫెస్టో రూపంలో అందించిన హామిలనున కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని ఇప్పటికే మహాలక్ష్మి పథకంలో రెండు పథకాలను అమలు చేశామని మరికొద్ది రోజుల్లో మరో రెండు పథకాలు అమలు చేస్తామని రా ష్ట ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగానే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్‌సౌకర్యం కల్పించిందని ఆరోగ్య శ్రీ పథకం రూ. 2లక్షల నుండి రూ. 10లక్షలకు పెంచిందని ఆయన తెలిపారు. విధంగానే ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించి ప్రజా పాలన ద్వార ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించటం జరు గుతుందన్నారు. ప్రతి గ్రామంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజల వద్దనుండి ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీపైన నమ్మకంతో ఓట్లువేసి గెలిపించారని వారి నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ముచేయదన్నారు. త్వరలోనే అర్హులైన వారందరికి ఆరు గ్యారెంటీ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజాప్రతినిధులు, అదికారులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలి

### ప్రజాపాలనలో ధరఖాస్తుల ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర అరుణశ్రీ



మంథని - ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరుగ్యారెంటీ పథకాలకు సంబంధించిన ప్రజాపాలనలో ధరఖాసు_ ప్రక్రియను శనివారం పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ మంథని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆమె పలు సూచనలు చేసి పలువురి వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు దళారులను ఆశ్రయించకుండా ముందుగానే ఉచితంగా ధరఖాస్తులను అందిస్తున్నామని దరఖాస్తులను ఇంటివద్ద నింపుకుని వార్డు సభలకు వచ్చి కౌంటర్లో అప్పగించాలని ఆమె అన్నారు. జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల 25వేల 838 కుటుంబాలు ఉన్నాయని గ్రామ మున్సిపల్ వార్డుల్లో షెడ్యూల్ ప్రకారం సభలను నిర్వహించి ప్రజలనుండి ధరకాసు_లను స్వీకరించటం జరుగుతుందన్నారు. ప్రతి వంద కుటుబాలకు ఒకకౌంటర్‌ను ఏరా ్వటు చేయటం జరిగిందన్నారు. ప్రజాపాలనకు ప్రజల నుండి విశేషస్పందన లభిస్తుందని ప్రజలకు ఏలాంటి ఇబ్బ ందులు కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని ఆమె అన్నారు. ప్రజల నుండి జనవరి 6వరకు దరఖాస్తులను స్వీకరించటం జరుగుతుందన్నారు. మంథని మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఏర్పాట్లు చాలా బాగున్నాయని మున్సిపల్ కమీషనర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికారు ్జన్ స్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, విద్యుత్‌శాఖ ఏఇ మల్లయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనతో ప్రజలకు చేరువైన కాంగ్రెస్ ప్రభుత్వం

మంథని రూరల్ - ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం మరింత చేరువైందని మంథని ఎంపిపి కొండ శంకర్ అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు శనివారం ప్రజాపాలన కార ్యక్రమంలో భాగంగా మండలంలోని సోమన్‌పల్లి, నాగెపల్లి, ఖాన్‌సాయిపేట, ఖానాపూర్, మల్లేపల్లి, విలోచవరం, బెస్తె పల్లి, చిల్లెపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని పలువురరి వద్దనుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారెంటీ పథకాలతో ప్రజల చిరకాల కోరికలను తీరుస్తుందన్నారు. రాష్ట్రంలోని మహిళలకు ఇప్పటికే ఉచిత బస్సు సౌకర్యం కల్పించటంతో పాటు ఆరోగ్యశ్రీ రూ. 2లక్షల నుండి రూ.10లక్షలకు పెంచటం జరిగిందన్నారు. మిగిలిన గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ రాజయ్య, ఎంపిడివో రమేష్, ఎపివో సదానందం, ఎవో శ్రీకాంత్‌తో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

# నూతన వాహనాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి మంథని డివిజన్ మీడియా కన్వీనర్ ఇనుముల సతీష్ కొనుగోలు చేసిన నూతన ఇన్నోవా వాహనాన్ని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శనివారం ప్రారంచారు హైదరాబాద్‌లోని మంత్రి నివాసం వద్ద వాహనాన్ని ప్రారంభించి కొద్ది దూరం మంత్రి స్వయంగా నడిపించారు. ఈ సందర్భంగా డిసిసి అదికార ప్రతినిధి సతీష్ మంత్రి శ్రీదర్‌బాబును శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మ ంత్రి శ్రీధర్‌బాబు ఇనుముల సతీష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

మంథని వార్త

# జీరో డే వేడుకల్లో శృతిమించితే చర్యలు తప్పవు

### - మంథని సిఐ సతీష్

మంథని - ప్రభాతవార్త



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జీరోడే వేడుకల్లో శృతిమించి ప్రవర్తిస్తే వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని మంథని సిఐసతీష్ తెలిపారు. నూతన సంవత్సరం వేడుకలను తీపి జ్ఞాపకంగా ఉంచుకునే విధంగా జ రుపుకోవాలని శృతిమించితే చర్యలు తప్పవన్నారు. నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యుల నడుమ జం ుపుకోవాలని తలి దండ్రులు త మ పిల్లలను ఇంట వద్దే ఉండేవిధంగా చూస ుకోవాలని య ువకులు మద్యం సే వించి వాహనాలను అతి వేగంగా నడిపించి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. నూతన సంవత్సర వేడుకలకు ఏలాంటి ప్రత్యేక అనుమతులు లేవని డిజెలు వినియోగించరాదన్నారు. అదేవిధంగా టపాసులు పేల్చి ఇతరులకు ఇబ్బ ందులు కల్గించవద్దన్నారు. డిసెంబర్ 31న రాత్రి 9గంటల నుండి డ్రంకన్‌డ్రైవ్ కార్యాక్రమాన్ని నిర్వహించనున్నామని దీనికోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మోటర్‌సైకిల్‌కు సంబంధించిన సైలెన్‌సర్లను తీసి శబ్దకాలుష్యం చేసేవారిపైన చర్యలు ఉంటాయన్నారు. మైనర్లు వాహనాలు నడిపిస్తే యజమానిపైన చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావర్ణంలో జరుపుకోవాలని ఆయన కోరారు.

# జడ్పిటిసి నేరెళ్లకు బీరువా వితరణ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



జిల్లా పరిషత్ పాఠశాల నేరెళ్ల విద్యార్థుల అవసరార్థం కీ॥శే అయన్నగారి లింగారెడ్డి స్మారకార్థం గ్రంథాలయ పుస్తకాలను భద్ర పరుచుకునేందుకు 8వేల రూపాయల విలువజేసే బీరువాను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యా సాగర్‌కు సిపిఎస్ ఉపాధ్యాయ ఉద్యోగం సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్నగారి హరిక్రిష్ణా రెడ్డి అందజేశారు. అదేవిధంగా మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల చిన్న లింగాపూర్ విద్యార్థులకు 50 మందికి టై, బెల్ట్‌లను ప్రదానం చేశారు. ఇల్లంతకుంట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10జిపిఎ సాధించిన విద్యార్థులకు గత 7 సంవత్సరాలుగా 2016 రూపాయలు ప్రతి విద్యార్థికి అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, నర్సింహ రెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.

# ప్రతిభను ప్రదర్శించేందుకు యువజనోత్సవాలు చక్కటి వేదికగా నిలుస్తాయి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**

**- విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలి**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో/పెద్దపల్లి, ప్రభాతవార్త:** యువతీ, యువకులు తమలోని ప్రతిభను ప్రదర్శించేందుకు యువజనోత్సవాలు చక్కటి వేదికగా నిలుస్తాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. శనివారం స్థానిక అమర్ చంద్ కల్యాణ మండపంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల ముగింపు కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ పాల్గొన్నారు. శనివారం ఉదయం నిర్వహించిన యువజనోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో సాంస్కృతిక పోటీలను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్ స్వామి వివేక నందా చిత్ర పటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సాయంత్రం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడారు. ప్రతి సంవత్సరం జనవరి 12వ తేదీన స్వామి వివేక నంద చేసిన సేవలకు గుర్తుగా వారి జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా పలు కార్యక్రమాలు చేపట్టి యువతకు క్రీడా సాంస్కృతిక పోటీలను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో నిర్వహిస్తున్నదని, ఇందులో భాగంగానే ఈ రోజు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించామని అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సురేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కమిటీని ఏర్పాటు చేసి జాతీయత ఉట్టిపడేలా కార్యక్రమం చేపట్టడం జరిగిందని, జిల్లా స్థాయి పోటీలలో గెలుపొంది మొదటి స్థానంలో నిలిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా ప్రతిభను చాటి జిల్లాకు పేరు తీసుకు రావాలని తెలిపారు. అనంతరం జానపద నృత్య, గేయ పోటీలలో గెలుపొందిన వారికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా జాతీయ అవార్డు గ్రహీతలు ఈదునూరి శంకర్, కొండా రవి, కె.ఆంజనేయులు, ఎస్.కనకయ్య, నర్సింగం వహరించగా, కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# లోకసభ ఎన్నికల ఖర్చులపై నిర్ణయం

**- జాయింట్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికలు 2024 సందర్భంగా పోటీలో ఉండే అభ్యర్థుల ఖర్చులపై నిర్ణయాన్ని తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన జిల్లా స్థాయి రేట్ ఫిక్సేషన్ కమిటీ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లోకసభ ఎన్నికలు 2024లో పోటీ చేయనున్న రాజకీయ పార్టీలు, లేదా అభ్యర్థుల ఎన్నికలలో ఉపయోగించే ప్రచార సామాగ్రి గాని, ఫ్లెక్సీలు గాని వారు ఉపయోగించే వాహనాలు, సభలు, సమావేశాలకు ఉపయోగించే సామాగ్రి, వేదికలకు ఉపయోగించే టెంట్ మైక్ సెట్ తదితర మైన వాటికి మార్కెట్లో ఎంత ఖర్చు చెప్తారో సామాగ్రి వారిగా ఖర్చులపై రాజకీయ పార్టీలతో చర్చ జరిపి అంశాల వారిగా నిర్ణయించడం జరిగింది. ప్రచార ఖర్చులు, ఎన్నికల ఖర్చులపై నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజాపాలన దరఖాస్తులపై పలు సందేహాలను వ్యక్తపరచగా వాటిని ఆమె నివృత్తిచేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్, డిసిఓ రామనుజాచారి, బీజేపీ పార్టీ ప్రతినిధి నాంపెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మోహనచారి, ఎంఐఎం పార్టీ ప్రతినిధి మొహమ్మద్ అబ్బాస్ సమి, సయ్యద్ బర్కత్ అలీ, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, టీడీపీ పార్టీ ప్రతినిధి కళ్యాడపు అగయ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామ సభను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్





**చందుర్తి, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రజా పాలన గ్రామ సభను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) కలెక్టర్ పూజారి గౌతమీ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో రాంరావుపల్లిట గ్రామంలో జరుగుతున్న గ్రామ సభను ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రామ ప్రజల నుంచి వివరాలను సేకరించారు. ప్రజా పాలన దరఖాస్తుల వివరాలను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలనలో దరఖాస్తుదారులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సమయ పాలన పాటిస్తూ ప్రజలకు సహాయ, సహకారాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రవీందర్, ఎంపివో ప్రదీప్, ఎంపిటిసి మ్యాకల గణేష్, సింగల్ విండో మాజీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అడిషనల్ కలెక్టర్కు స్థానిక జడ్పిటిసి నాగం కుమార్ పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు నాలుగు గ్రామాల్లో ప్రజాపాలన..

## రెండు గ్రామాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలంలోని బ్రాహ్మణపల్లి, దేశాయిపల్లి, ఎలబాక, గంగారం గ్రామాల్లో శనివారం జరుగగా బ్రాహ్మణపల్లి, దేశాయిపల్లిలోని ప్రజాపాలన జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారుల వద్ద గల దరఖాస్తులను పరిశీలించి ఎక్కడ తప్పులు దొర్లకుండ ఫారాలను పూరించే విధంగా మండల తహశీల్దార్ తిరుమల రావు తో పాటు అధికారులకు పలు సూచనలు, సలహాలు చేస్తూ పకడ్బందీగా కొనసాగించాలని కోరారు. ఇదిలా ఉండగా ఎలబాకలో 795, గంగారం గ్రామంలో 395 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపిడివో శ్రీనివాస్ తెలిపారు. అదే విధంగా బ్రాహ్మణపల్లిలో 212, దేశాయిపల్లిలో 339 దరఖాస్తులు స్వీకరించినట్లు తహశీల్దార్ తిరుమల రావు, ఎంపివో ప్రభాకర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, సర్పంచులు కాంతా రెడ్డి, జ్యోతి సురేందర్ రెడ్డి, గాజుల ప్రసన్న, కోమల్ రెడ్డి, ఎంపిటిసి వీరారెడ్డి, ఉప సర్పంచులు దేవయ్య, నల్ల తిరుపతి రెడ్డిలతో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు డిసెంబర్ 31 వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**- రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజలు డిసెంబర్ 31 వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ సూచించారు. డిసెంబర్ 31న రాత్రి నిర్వహించుకునే వేడుకల సందర్భంగా కమీషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులతోపాటు ట్రాఫిక్, టాస్క్ఫోర్స్, క్రైమ్, షీటీమ్స్, మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచి సిబ్బందితో ప్రమాదాల నివారణకు, అక్రమ సిట్టింగ్లు, ఆరు బయట మద్యం సేవించడం, గుంపులు, గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధింపులకు గురి చేస్తూ ఇబ్బందుల పెట్టే వారిపై ఎప్పటికప్పుడు వర్యవేక్షణతోపాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30గంటల లోపు ముగించుకోవాల్సి ఉంటుందని, ఈ నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే సంస్కృతి కార్యక్రమాలకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలని అన్నారు. ఆర్కెస్ట్రా, డిజెలు, మైకులు ఉపయోగించడం, బాణ సంచా నిషేధమని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. మద్యం దుకాణాలు, వైన్ షాపులు, బార్స్, రెస్టారెంట్స్ ప్రభుత్వం అనుమతించిన సమయ పాలన పాటించాలని పేర్కొన్నారు. 31 రాత్రి 10గంటల నుంచి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే కూడా చట్టపరంగా చర్యలు తప్పవని తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం కమీషనరేట్ ప్రజలకు సిపి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.




వార్త

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్పూర్, వెల్గటూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్, కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్, హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం

సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364